عٰلِمُ الْغَيْبِ فَلَا يُظْهِرُ عَلٰى غَيْبِهٖ اَحَدًا۔
اِلَّا مَنِ ارْتَضٰى مِنْ رَّسُوْلٍ (الجن:27,28)

## ఆకాశపు అనేక శుభవార్తల దర్పణమైన దైవ కార్యము

# తహ్రీకె జదీద్


**కూర్పు** : **ఖుర్షీద్ అహ్మద్ అన్వర్.**
వకీలుల్ మాల్ తహ్రీకె జదీద్ ఇండియా

**అనువాదము** : హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్



**ప్రచురణ** : వకాలతె మాల్ తహ్రీకె జదీద్,
అన్జుమన్ అహ్మదియ్యా భారత్, ఖాదియాన్


## ఓ ఆకాశ రాజ్యపు గాయకులారా!

హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా (ర) వ్యాఖ్యానములు

"ఇప్పుడు అల్లాహ్ తాలా ఉత్సాహ స్థితిలో ఉన్నాడు. మీకే అవును మీకే ముఖద్వార ప్రవేశము అప్పగించెను. ఓ ఆకాశపు రాజ్యపు గాయకులారా! ఓ ఆకాశపు రాజ్యపు గాయకులారా!! ఓ ఆకాశపు రాజ్యపు గాయకులారా!!! ఆస్థానము కంపించునట్లు, దేవదూతలు వణుకునట్లు మరొకసారి తమ రక్తముతో ఈ శంఖమును పూరింపుము. ఆవేదనతో కూడిన మీ స్వరము, తక్బీర్, ఏకత్వ సాక్ష్యపు నినాదాల వలన అల్లాహ్ తాలా ఆకాశము నుండి భూమిపై దిగిరావలెను. తద్వారా అల్లాహ్ పాలన ప్రపంచంలో స్థాపించబడును. ఇందుకే నేను తహ్రీకె జదీద్‌ను ప్రారంభించితిని. ఇందు కొరకే త్యాగము చేయవలెనని నేను కోరుచున్నాను. నేరుగా రండి, అల్లాహ్ సైన్యములో చేరండి. హజ్రత్ ముహమ్మద్ స.అ.స సింహాసనమును మసీహ్ ఆక్రమించెను. మీరు దానిని స్వాధీన పర్చుకొని మరల హజ్రత్ ముహమ్మద్ స.అ.స కు ఇవ్వవలెను. హజ్రత్ ముహమ్మద్ స.అ.స ఆ సింహాసనమును అల్లాహ్‌కు ఇచ్చెదరు. నేను వ్యాఖ్యానించుచున్నది అల్లాహ్ ప్రవచనములు. కావున నా మాట వినుము, అనుసరించుము. ఇది నా స్వరము కాదు. అల్లాహ్ ఆజ్ఞను మీకు అందిస్తున్నాను. నన్ను అనుసరించుము. అల్లాహ్ మీతో ఉండుగాక! అల్లాహ్ మీతో ఉండుగాక!! అల్లాహ్ మీతో ఉండుగాక!!! మీరు ఇహ, పర లోకములో గౌరవము పొందెదరు గాక ! ఆమీన్"

(సైరె రూహానీ సంపుటి 3 పుట 619)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# సత్య స్వప్నములు, దైవ, సువార్తవాణీల ప్రాముఖ్యత

అల్లాహ్ తాలా ఈ ప్రపంచమునకు సృష్టికర్త, యజమాని అయినందున తను సజీవుడు, సర్వస్థితి కారణుడు, సర్వశ్రవణ సమర్థుడు, సర్వజ్ఞుడు, మాటలాడటమే కాదు తనను పిలిచిన వారికి సమాధానము కూడ ఇచ్చునని నిరూపించుకొనుటకు తన సత్యదాసులకు, సత్కార్యులకు వారి ఆధ్యాత్మిక స్థితిగతులను బట్టి సదా మార్గదర్శనము చేయునని ఇస్లాం బోధన. సూచనలు, రహస్యములతో కూడిన శుభవార్తనందించు స్వప్నముల ద్వారా ఆ ప్రక్రియ మొదలగును. అందుకే వీటిని విశ్లేషించాల్సిన అవసరముండును. కాని దాసుడు గమనించినచో వాటి ప్రామాణికాన్ని బట్టి అవి కరుణామయుని నుండేనని తెలుసుకొనవచ్చును. సత్య స్వప్నము కార్యరూపము దాల్చునని, సత్ఫలితములందించునని పవిత్ర ఖురాన్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనములు స్పష్టము చేయుచున్నవి. పై వ్యవస్థకు ప్రాధమిక సాధనమైన ఆకాశపు ఈ మార్గదర్శనమును ప్రవక్తుత్వంలోని 46వ భాగముగా సత్యదూత హజ్రత్ ముహమ్మద్ స.అ.స.



పేర్కొన్నారు. ఇదే అంశము పవిత్ర ఖురాన్‌లో ఇట్లు తెలుపబడెను.

لَهُمُ الْبُشْرٰی فِی الْحَيٰوةِ الدُّنْيَا وَفِی الْاٰخِرَةِ۔ (یونس:65)

అనగా వారికి ఈ ఐహిక జీవితములో కూడ శుభములు గల బహుమతులు లభించును. పరలోక జీవితములో కూడ బహుమతులు లభించును. (యూనుస్:65) మరో చోట ఈ దైవానుగ్రహ వైవిధ్యభరిత ప్రస్థావన ఇట్లు చేయబడెను.

اِنَّ الَّذِيْنَ قَالُوْا رَبُّنَا اللّٰهُ ثُمَّ اسْتَقَامُوْا تَتَنَزَّلُ عَلَيْهِمُ الْمَلٰٓئِكَةُ اَلَّا تَخَافُوْا وَلَا تَحْزَنُوْا وَاَبْشِرُوْا بِالْجَنَّةِ الَّتِیْ كُنْتُمْ تُوْعَدُوْنَ۔ (حٰمٓ سجدہ:31)

అనగా అల్లాహ్ మా ప్రభువు అని సహనము వహించి ఈ ధర్మములో స్థిరపడిన వారిపై దేవదూతలు ఇట్లనుచు అవతరించును. భయపడకుము, పూర్వపు తప్పిదమునకు దు:ఖించకుము. మీతో చేయబడిన వాగ్దానపు ఈ స్వర్గము లభించినందులకు ఆనందించుము.
(హా.మీం.సజ్దాహ్:31)

సత్యదర్శనము, శుభవార్తనందించు స్వప్నముల గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు వివరించిరి.

“స్వప్నమును తిరస్కరించడం అల్లాహ్ తాలా ను తిరస్కరించడమే. వాస్తవముగా అల్లాహ్ తాలా ఉన్నాడు, నిశ్చయముగా ఉన్నాడు.శుభవార్తలు, సత్యస్వప్నములు అతని ద్వారా వెలువడును. అవి పూర్తగును కూడ. సత్యము, సన్మార్గము లో మానవుడు ప్రగతి సాధించిన ప్రతిభ పొందిన కొద్ది సత్యము, శుభవార్తనందించు స్వప్నములు పొందును.”
(మల్ఫూజాత్ సంపుటి 5, పేజి 401)

వాస్తవాల దర్శనములు, సత్య స్వప్నముల కంటే ఉత్తమమైనవి. ఇది కూడ వేదాంతములోని ఒక భాగము. ఈ స్థానము పొందిన వ్యక్తి కూరుపాటు, పూర్తిగా చూస్తున్న పరిస్థితిలో కూడ రహస్య విషయమును, జరుగబోయే అంశమును సత్యదర్శన సమయమున చాలా స్పష్టముగా మధ్యలో ఒక తెర చాటున దర్శించుకొనును. ఈ సత్యదర్శన దృశ్యాలు కూడ సత్య స్వప్నము వలె చూచినట్లే లేదా విశ్లేషణ ప్రకారము సంభవించి తీరును. విజ్ఞానము గల వారికి మాత్రమే ఈ స్థాయి లభించును.

సత్య దర్శనము ను మించినది దైవవాణి, స్వచ్ఛమైన సువార్తవాణి. సంపూర్ణ విద్యకు చెందిన అత్యున్నత స్థాయి. ఆధ్యాత్మిక రంగంలోని ప్రత్యేకమైన ఈ స్థానములో అల్లాహ్ తాలా ఎన్నుకొనిన తమ దాసునితో నేరుగా సంభాషించును, తన అభీష్టమును అతనికి తెలియపర్చును. భవిష్యత్తులో సంభవించే సంఘటనలను ముందే తెలపును. ఈ విషయమును వివరించుచు పవిత్ర ఖురాన్‌లో అతడిట్లు ఉపదేశించెను.

عٰلِمُ الْغَيْبِ فَلَا يُظْهِرُ عَلٰى غَيْبِهٖ اَحَدًا اِلَّا مَنِ ارْتَضٰى مِنْ رَّسُوْلٍ (الجن:27,28)

అనగా “అగుపడని దానిని ఎరుగువాడు అతడే. అతడు తమ రహస్యమును ఎవరికి తెలుపడు. ఈ కార్యమునకు అతడు ఇష్టపడు ప్రవక్తకు తప్ప.” (అల్ జిన్న్:27,28)

ఈ సూక్తి ప్రకారము గొప్ప సత్యములను, రహస్య విషయములను తన సంభాషణ, సంబోధనము ద్వారా భూమి పై ఆకాశపు రాజరిక ప్రతినిధులు గానున్న తన ప్రియ దాసులకు మాత్రమే తెలుపునని అర్థమవుతుంది. సర్వజ్ఞుడైన అతని ద్వారా వారికి తెలుపబడిన రహస్య, భవిష్యవాణీలు కఠిన, క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని నియమిత సమయము లో గొప్ప రీతిలో పూర్తగును.



## ఈ కాలపు సంస్కర్త పలు సత్యదర్శనములు, దైవవాణీలు

అల్లాహ్ తాలా ఉనికి మాదిరిగానే అతని లక్షణములు కూడ శాశ్వతమైనవి. అందుకే అతని సన్నిహితులతో తాను జరిపే సంభాషణలు కూడ ఒక స్థానము, కాలముకు పరిమితమైనవి కావు.

وہ خدا اب بھی بناتا ہے جسے چاہے کلیم
اب بھی اُس سے بولتا ہے جس سے وہ کرتا ہے پیار

ఇష్టపడిన వానిని ఆ అల్లాహ్ నేడు కూడ సత్కరించును
ప్రేమించు వాని తో అతను నేడు కూడ మాటలాడును

నిరంతరం కొనసాగే అల్లాహ్ తాలా ఈ సంప్రదాయం ప్రకారం నేటి కాలములో కూడ అతని ఒక సత్పురుషుడు భూమి పై ఆకాశపు రాజ్యమునకు ప్రతినిధిగా వచ్చెను. ప్రతి జాతి తమ తమ ధార్మిక గ్రంథముల భవిష్యత్వాణీల ప్రకారము శతాబ్దాల తరబడి నిరీక్షిస్తున్న ఆ వాగ్దత్త మహా పురుషుడు అవతరించెను. అనగా ఆ మహిమాన్వితుడు అహ్మదియ్య సంఘ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం అని మా ఉద్దేశ్యము. పవిత్ర ఖురాన్ ప్రస్తావించిన గొప్ప భవిష్యవాణి (అస్సఫ్:10) لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ كُلِّهٖ (الصّف:10) ప్రకారము ఇస్లాం ద్వితీయ కార్యము, సర్వమతాలపై ఆధ్యాత్మిక విజయము కొరకు మసీహ్, మహ్దీ అను ఉత్తమ స్థాయి అతనికి నొసంగబడెను. తమరి అవతరణ లక్ష్యాలు నిర్దేశించిన ఉన్నత స్థానములో పూర్తగుటకు అందుకు అనుగుణంగా హజ్రత్ ముహమ్మద్ స.అ.స మినహా మరెవరికి అందని రీతిలో తమరికి సత్య దర్శనములు, భవిష్యవాణీలు అందినవి. అతి సమీప కాలములో ఇస్లాంకు అంతర్జాతీయ విజయము లభించునని తెలుపు హుజూర్ అలైహిస్సలాం గారి పలు గొప్ప శుభవార్తలను ఇచట

పాఠకులకు అందించుచున్నాము. ఇవి తహ్‌రీకె జదీద్ పరిధిని, కార్యక్రమాలను వివరించుతు ఈ కాలంలో జమాఅతులోని ప్రతి సభ్యుని బాధ్యతలను కూడ సూచించుచున్నవి. ఖాదియాన్ వాసులు కూడ తమరిని ఎరుగని అస్థిర పరిస్థితులలో అల్లాహ్ తాలా తమరిని ఉద్దేశించి ఈ విధంగా తెలిపెను.

☆ "నీ ప్రచారమును నేను ప్రపంచ నలుమూలల వ్యాపింప చేయుదును." (తజ్కిరహ్: పుట 260)

☆ "ప్రపంచ అంచుల వరకు నేను నీకు గౌరవముతో కూడిన ఖ్యాతి ప్రసాదింతును. నీ పేరు మారుమ్రోగును. నీ పై ప్రేమను మనుషులలో పూరించెదను."

(ఇజాలయె ఔహామ్. రూహానీ ఖజాయిన్ సంపుటి 3 పుట 742)

☆ "ఈ భూమి నీది నీ అనుచరులది."

(అల్‌హకమ్ 14 జూలై 1935, పేజి 4)

☆ "ఈ ప్రపంచము అంతమయ్యే రోజు వరకు అల్లాహ్ తాలా నీ నామమును గౌరవముతో నిలుపును. నీ ఆహ్వానమును ప్రపంచ నలు మూలల వ్యాపింపచేయును."

(ఇష్తిహార్ తక్మీలె తబ్లీఘ్ 20 ఫిబ్రవరి 1886)

☆ "ఒక నూతన విధానము, క్రొత్త ఆకాశము, నవ భూమిని మేము ఆకాంక్షిస్తున్నాము." (కితాబుల్ బరియ్యహ్: రూహానీ ఖజాయిన్, సంపుటి 13 పుట 104.105)

☆ "అరబ్బు సత్పురుషులు, షామ్ మహనీయులు నీ కొరకు ప్రార్థనలు చేయుదురు. భూమ్యాకాశములు నీ పై దురూద్ పంపుచున్నవి. సింహాసనము నుండి అల్లాహ్ తాలా నిన్ను ప్రశంసించుచున్నాడు."



(తజ్కిరహ్: పేజి 162)

☆ "నా మహిమను నేను చూపెదను. నా శక్తితో నీకు ఉన్నత స్థాయి కల్పించెదను, నీ శుభములు వ్యాపింపజేయుదును."

(అంజామె ఆథమ్: రూహానీ ఖజాయిన్ సంపుటి 11 పుట 51)

☆ "నీకు నేను అనుగ్రహము పై అనుగ్రహము ప్రసాదించెదను. తుదకు చక్రవర్తులు నీ వస్త్రముల నుండి శుభములు వెతుకుదురు."

(కితాబుల్ బరియ్యహ్: రూహానీ ఖజాయిన్ సంపుటి 13 పుట 179)

☆ "నా జమాఅతును నేను రష్యా (దేశము) లో ఉసిక మాదిరిగా (వ్యాపించినట్లు) చూస్తున్నాను." (తజ్కిరహ్: పుట 813)

☆ "సత్యము జయించును. పూర్వ కాలములో ఇస్లాం సాధించిన ప్రగతి కాలము మరల వచ్చును. గతంలో ఉదయించిన ప్రకారము సంపూర్ణ కాంతితో మరల ఉదయించును."

(ఫతహ్ ఇస్లాం పుట 15)

అల్లాహ్ తాలా దయ వలన నేడు మనము ఆ దైవ వాగ్దానాలను తహ్‌రీకె జదీద్ ద్వారా అత్యున్నత స్థాయిలో సంపూర్ణ కాంతితో కార్యరూపం దాల్చుతూ చూస్తున్నాము. ప్రస్తావించబడిన భవిష్యవాణీలు నిజమైనవని అహ్మదియ్య సంస్థ పై ఉదయించుచున్న ప్రతి దినము సాక్ష్యాధారాలతో నిరూపించుచున్నది.

## హుజూర్ అలైహిస్సలాం గారి రెండు సత్యదర్శనములు

ఇస్లాం విజయము గురించి అల్లాహ్ తాలా ద్వారా అందిన శుభవార్తలన్నియు అతి త్వరలో పూర్తగునని హజ్రత్ అఖ్‌దస్ మసీహ్

(అ) గారికి విశ్వాసమును పెంచే రెండు సత్యదర్శనములు కూడ చూపబడెను. అందులోని ఒక సత్యదర్శనము, దాని భావమును విశ్లేషిస్తూ హుజూర్ (అ) ఇట్లు వ్రాసిరి.

"రాత్రి వేళ నేను ఒక చోట కూర్చున్నట్లు చూసితిని. మరో వ్యక్తి నా వెంటే వున్నాడు. అప్పుడు ఆకాశము వైపు చూడగా అనేక నక్షత్రములు ఒకే చోట చేరినట్లు నేను గమనించితిని. వెంటనే ఆ నక్షత్రముల వైపు సూచించుతూ '**ఆకాశపు రాజ్యము**' అని అంటిని. ఆకాశపు రాజ్యము అనగా అల్లాహ్ తాలా ప్రపంచములో వ్యాపింపజేయు మన సంఘ గొప్ప పురుషులని నేను భావించితిని."(తజ్కిరహ్:ముద్రణ 2005, పేజి 575)

బైబిల్ పాత నిబంధన, క్రొత్త నిబంధన, తాల్ముద్‌లో ప్రస్తావించబడిన 'ఆకాశపు రాజ్యమే' ఇది అని స్పష్టమవుతుంది. ఈ ఆకాశపు రాజ్యమును మొదట హజ్రత్ ముహమ్మద్ స.అ.స ప్రారంభించిరి. ఈ ఆకాశపు రాజ్యము మరల తహ్‌రీకె జదీద్ త్యాగధనుల ద్వారా పున:ప్రారంభమగుట నిర్ణయించబడినదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ప్రకారము తెలియనైనది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి 1891వ సంవత్సరంలో మరొక సత్య దర్శనము చూపనైనది. పవిత్ర ఖురాన్ లోని అల్లాహ్ తాలా సూక్తి

يُمْدِدْكُمْ رَبُّكُمْ بِخَمْسَةِ الٰفٍ مِّنَ الْمَلٰئِكَةِ مُسَوِّمِيْنَ (آلِ عمران:126)

అనగా "మీ ప్రభువు అతి భీకర యుద్ధము చేయగల ఐదువేల దేవదూతలను పంపి సహాయము అందించగలడు." (ఆలె ఇమ్రాన్:126) ప్రకారము 5 వేల సైనికులతో కూడిన ఆధ్యాత్మిక సైన్యము ఆకాశపు గొప్ప కార్యమైన ఇస్లాం విజయము కొరకు మీకు లభించునని శుభవార్త



అందించనైనది. అది తహ్‌రీకె జదీద్ ద్వారా ఇతరులకు అసూయ కలిగేంత గొప్ప రీతిలో ప్రాణ, ధన త్యాగము చేయుచున్న 'ప్రథమ కార్యాలయ చందాదారుల' రూపములో పూర్తయినది. హుజూర్ (అ) తన ఈ సత్య దర్శనమును తెలుపుతూ ఇట్లు పేర్కొనిరి.

"మానవ రూపములో ఇద్దరు వ్యక్తులు ఒక గృహములో కూర్చున్నట్లు సత్య దర్శనాస్థితిలో నేను చూసితిని. ఒక వ్యక్తి నేలపై కూర్చోగా రెండవ వ్యక్తి పై కప్పు సమీపమున కూర్చున్నాడు. నాకు ఒక లక్ష సైన్యము కావాలని నేలపై కూర్చున్న వ్యక్తినుద్దేశించి నేను కోరితిని. కాని అతను ఎలాంటి సమాధానమివ్వకుండా మౌనం వహించెను. అప్పుడు పై కప్పు సమీపమున కూర్చున్న ఆ రెండవ వ్యక్తి నుద్దేశించి నాకు ఒక లక్ష సైన్యము అవసరమని కోరితిని. నా మాట విని ఒక లక్ష సైన్యము లభించదు కాని 5 వేల సైన్యము లభించునని తెలిపెను. 5 వేల మంది చాలా తక్కువే కాని అల్లాహ్ తలచినచో కనిష్టులు గరిష్టులపై విజయము పొందెదరని నా మనస్సులో భావించితిని. అప్పుడు నేను ఈ సూక్తి పఠించితిని.

كَمْ مِّنْ فِئَةٍ قَلِيْلَةٍ غَلَبَتْ فِئَةً كَثِيْرَةً بِإِذْنِ اللّٰهِ (البقرة:250)

(ఇజాలయె ఔహామ్ ప్రథమ ముద్రణ పుట 97-98, అనుబంధము)

## హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) విశ్లేషణ

తహ్‌రీకె జదీద్ ప్రథమ కార్యాలయ (1934-1953) త్యాగధనుల ఈ సత్యదర్శనము పూర్తయినది. సుస్థిర ధర్మ శుభప్రద ఆకాశ ఘన కార్యములో వారి ప్రాథమిక త్యాగములు నిస్సందేహంగా అధిక ప్రాముఖ్యత గలవి. తహ్‌రీకె జదీద్ స్థాపకులైన హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని

(ర) గారు స్వయాన ఈ సత్య దర్శనమును తహ్‌రీకె జదీద్ మొదటి 19 సం॥ల కాలములోని 5 వేల చందాదారులతో పోల్చినారు. తీవ్ర వ్యతిరేక పరిస్థితులలో వారి ప్రారంభ, నిస్వార్థ త్యాగములు నిశ్చయముగా ఉన్నతమైన ఇస్లాం భవన నిర్మాణములో శక్తివంతమైన, శాశ్వత పునాదిగా గుర్తింపు పొందినవి. హుజూర్ ఇట్లు ఉపదేశించిరి.

"తహ్‌రీకె జదీద్ ద్వారా పూర్తయిన హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి ఒక భవిష్యవాణి గురించి ఖాజీ అక్మల్ గారి ఒక వ్యాసము అల్‌ఫజల్ (పత్రిక)లో రెండు మూడు రోజుల క్రితం చదివితిని. హజ్రత్ మసీహ్ మూవూద్ (అ) గారి భవిష్యవాణి తహ్‌రీకె జదీద్ చందాదారుల రూపంలో పూర్తయినదని రెండు మూడు సం॥ల ముందే నాకు కూడ ఇదే ఆలోచన కలిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి ఈ సైన్యమే లభించునని శుభవార్త అందెను. అల్లాహ్ తాలా ఇస్లాం విజయమునకు ఒక శాశ్వత, సుస్థిర పునాది ఈ సైన్యము ద్వారానే వేయదలచెను. ప్రపంచములో ఎల్లప్పుడు ఇస్లాం ప్రచారము సాగునట్లు ఈ సైన్యము తన సంకేతమును స్థిరపరచును."

(ఖుత్బా జుమా 18 నవంబర్ 1938)

మరో సందర్భమున ఇట్లు ప్రసంగించిరి.

"ఈ సత్యదర్శనముతో తహ్‌రీకె జదీద్ సంఘటనలు పోలిక కలిగి వున్నవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి 5 వేల సైన్యము లభించునని వారు చూసినారు."(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 21 డిశంబర్ 1939)

ఇదే క్రమంలో జీవిత సమర్పితుల ప్రస్తావన చేస్తూ తమ ప్రసంగం లో ఇట్లు ఉపదేశించిరి.

"హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సత్య దర్శనము ప్రకారము



తమరికి 5 వేల సైనికులు బహుకరించబడుదురు. ఒక ప్రక్క తహ్‌రీకె జదీద్ చందాదారుల రూపంలో ఇది పూర్తగుటయే గాక రెండవ ప్రక్క తహ్‌రీకె జదీద్ ఆధ్వర్యములో ఇస్లాం వాక్యము జయమునొందుటకు తమ జీవితమును సమర్పించు 5 వేల ప్రచారకులు కూడ సిద్దము కావలెనని నా ఆకాంక్ష." (ప్రసంగము: 27 డిశంబర్ 1939)

మరో సందర్భమున ఇట్లు వ్యాఖ్యానించిరి.

"జ్ఞప్తియందుంచుకొనుము ! అల్లాహ్ తాలా దయవలన హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి ఆ భవిష్యవాణి తహ్‌రీకె జదీద్ ద్వారా పూర్తగుచున్నది. మొదటి రోజునే ఇస్లాం విజయ పునాది, అహ్మదియ్య జయము మూలము, హజ్రత్ ముహమ్మద్ స.అ.స నామమును మరల జీవింపచేయు కేంద్రము తహ్‌రీకె జదీద్ ద్వారా నిర్ణయించబడినది... ఈ 5 వేల సైనికుల త్యాగములు మున్ముందు ప్రపంచంలో ఒక విప్లవము సృష్టించును. భవిష్యత్తులో ఈ పిలుపు ఏ రూపము దాల్చునో, ఈ పిలుపు ఎటువంటి ఫలితములు అందించునో ? ఈ విషయములన్ని అల్లాహ్ కే తెలియును. సంపూర్ణ సున్నితము, ప్రేమ, స్వేచ్ఛ, విధేయతతో వినయం, వినమ్రత ప్రదర్శిస్తూ అల్లాహ్ తాలా వైపు పయనించుట, త్యాగాలు సమర్పించుట మాత్రమే మన కర్తవ్యము. అతని కృప, అనుగ్రహముల ఆశావాహులం." (అల్ ఫజల్ దినపత్రిక లాహోర్: 20 నవంబర్ 1951)

ఇంకను ఇట్లు ఉపదేశించిరి.

"తహ్‌రీకె జదీద్ గొప్ప ప్రయత్నము. ఇందులో పాల్గొనిన వారికి అల్లాహ్ తాలా తన ఆస్థానములో చోటు కల్పించును. ఎందుకనగా వీరు అల్లాహ్ ధర్మమును జీవింపచేయుటకు ఇందులో పాల్గొనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సత్యదర్శనమును పూర్తి చేయుచున్న ఆ 5 వేల

సైన్యము ఇదే."(ఉస్నీస్ సాల కితాబ్ పుట 21)
అలాగే మరో చోట ఇట్లు పేర్కొనిరి.

"హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తన సత్యదర్శనము ద్వారా తెలిపిన ఆ 5 వేల సైనికుల బృందంలో ప్రవేశము పొందే భాగ్యము మన జమాఅతులోని మిత్రులకు అల్లాహ్ తాలా వారి హృదయాలను తెరిచి కల్పించవలెనని నేను ప్రార్థన చేయుచున్నాను."

(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 24 నవంబర్ 1938)

తహ్‌రీకె జదీద్ ప్రథమ కార్యాలయముకు చెందిన ఆ 5 వేల అదృష్టవంతుల చందాదారుల త్యాగములను శాశ్వతముగా సజీవముగా ఉంచుటకు వారి నామముల జాబితాను పుస్తక రూపంలో జూన్ 1959 లో వకాలతె మాల్ తహ్‌రీకె జదీద్ రబ్వా మొదటి సారి ముద్రించినది. అదే జాబితాను నూతన తరహాలో కంప్యూటర్ కంపోజింగ్ ద్వారా మరోసారి ముద్రించనైనది. మొదటి కాలమునకు చెందిన ప్రథమ చందా దారులందరి సత్యమును, త్యాగమును అల్లాహ్ తాలా స్వీకరించుగాక!, అహ్మదియ్య సంఘ ప్రతి వంశము తన పూర్వీకుల అడుగుజాడలను అనుసరించే అనుగ్రహము పొందు గాక! ఆమీన్.

## వాగ్దత్త సుపుత్రుని భవిష్యవాణి – తహరీకె జదీద్

అంతర్జాతీయ స్థాయి భవిష్యవాణి అనగా 'వాగ్దత్త సుపుత్రుని భవిష్యవాణి' హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అవతరణ ఉద్దేశ్యములు అత్యున్నత స్థాయిలో పూర్తగుటకు అల్లాహ్ తాలా ద్వారా అందిన అనేక భవిష్యవాణీలలో ఒకటి. హుష్యార్‌పూర్ నగరంలో నిరంతరం 40 రోజులు తమరు చేసిన వినమ్రతతో కూడిన ప్రార్థనల, అభ్యాసాల ఫలితంగా ఈ విషయము మీకు తెలుపబడెను. తమరి వినమ్రతను అల్లాహ్ తాలా



స్వీకరిస్తూ ఒక వాగ్దత్త, అందమైన సుపుత్రుని జనన విషయము గూర్చి మీకు ముందే శుభవార్త అందించెను. అందులోని లక్షణములలో ఒకటి ఇట్లు గలదు.

**" అతడు విశ్వవ్యాప్తంగా ప్రఖ్యాతి గావించును.**
**అతని ద్వారా జాతులు శుభములు పొందును."**

(ఇష్తిహార్ తక్మీలె తబ్లీఘ్ 20 ఫిబ్రవరి 1886)

'వాగ్దత్త సుపుత్రుని శుభవార్త' ప్రకారము 12 జనవరి 1889 తేదీన ఖాదియాన్‌లో తహ్‌రీకె జదీద్ స్థాపకులు హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ (ర) జన్మించిరి. దైవ వాగ్దానాలకనుగుణంగా తమరు కారుణ్యమూర్తులైన పవిత్ర తల్లిదండ్రుల నీడలో త్వర త్వరగా ఎదుగుతూ 14 మార్చి 1914 తేదీన జమాఅతు అధిక సభ్యుల ఓటుతో మసీహ్ ద్వితీయ ఉత్తరాధికారిగా ఎన్నికై ఖిలాఫత్ పీఠముపై ఆసీనులైరి. తమరి 51 సం॥ల ఖిలాఫత్ పదవి కాలంలో ఆధ్యాత్మిక, ప్రవర్తన, విద్యా, పాలనాపరమైన రంగాలలో జమాఅతు ఘననీయంగా అభివృద్ధి చెందుటకు దోహదపడ్డారు. ఇందులో భాగంగా ప్రాణదాత అయిన ఇస్లాం సందేశమును భూమి అంచుల వరకు అందించుటకు అల్లాహ్ తాలా ఆజ్ఞతో 1934 లో విప్లవాత్మక కార్యము తహ్‌రీకె జదీద్ ను ప్రారంభించిరి. ఇందు మూలంగా నేడు అహ్మదియ్య సంఘము ప్రపంచ పటములోని 198 దేశాలలో అల్లాహ్ తాలా దయతో స్థిరపడెను. తమరే 'వాగ్దత్త సుపుత్రుడ' ని హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా (ర) గారికి 1944 లో అల్లాహ్ తాలా తెలిపిన పిదప మస్జిద్ అఖ్సా ఖాదియాన్‌లో తమరిట్లు ప్రకటించిరి.

"జనవరి మొదటి వారంలో బుధ లేదా గురువారం రోజున అర్ధరాత్రి నేనొక ఆశ్చర్యకర స్వప్నము చూసితిని........చాలా గట్టి ధ్వనితో

ప్రసంగిస్తూ నేను అరబ్బి మాట్లాడుతున్నాను..అంతలోనే నా నాలుక ద్వారా

وَاَنَا الْمَسِيحُ الْمَوْعُوْدِ مَثِيْلُهُ وَخَلِفَتُهُ

అను పదములు వెలువడినవి. అనగా 'నేనే వాగ్దత్త మసీహ్ పోలికలు గల ప్రతినిధి'ని. 19 వందల సం॥ల నుండి కన్యలు నిరీక్షిస్తున్న వ్యక్తిని నేనే అని ఉపన్యాసములో అన్నాను. ....ఆ తర్వాత పరిశుభ్రమైన దుస్తులు ధరించిన కొందరు 7 లేదా 9 యువ మహిళలు పరుగిడుతూ నా వద్దకు వచ్చినట్లు నేను చూసితిని. నాకు అస్సలాము అలైకుం తెలిపి వారిలోని పలువురు శుభము కై నా దుస్తులను తమ హస్తములతో తాకుచూ మేము మీ కొరకు 1900 సం॥ల నుండి ఎదురుచూస్తున్నామని అంటున్నారు. హజ్రత్ మసీహ్ నాస్రి ఇంజీల్ లో తన ద్వితీయ రాక గురించి పేర్కొనిన భవిష్యవాణి ఇది...... ఇచట నేను అర్థము చేసుకొనినదేమనగా హజ్రత్ మసీహ్ నాస్రి వాడుక భాషలో కన్యలుగా అభివర్ణించిన పలు జాతులు నా కాలములో నా ప్రచారముతో లేదా నా మూలంగా వెలువడిన ప్రసంగములు, పుస్తకముల ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారిని విశ్వసించుట జరుగును. ఇటుల అల్లాహ్ తాలా దయ వలన వారు నా ద్వారా స్వీకరించినవారనబడుదురు. కన్యలు వరునితో కోటలో ప్రవేశించునను హజ్రత్ మసీహ్ నాస్రి భవిష్యవాణి అల్లాహ్ తాలా అనుగ్రహముతో తహ్రీకె జదీద్ ద్వారా పూర్తగును. నేను వేసిన బీజము ఒకప్పుడు వృక్షమగును. మసీహ్ పోలికలు గల వ్యక్తి ద్వారా శుభములు పొందుటకు ఇదే క్రైస్తవ జాతులు దాని నీడలో సేద తీరుటకై వచ్చును. ఇటుల అల్లాహ్ తాలా పాలనలో ప్రవేశించెదరు."

(ఖుత్బా జుమా: 28.ఫిబ్రవరి.1944)

ఇదే క్రమంలో హుష్యార్‌పూర్ నందు నిర్వహించిన బహిరంగ సభలో హుజూర్ ఇట్లు ప్రసంగించిరి.



"ఇస్లాం, ఇస్లాం స్థాపకుల కు ప్రతికూలంగా ప్రజలు చేపడుతున్న కార్యకలాపాలను చూసి ఖాదియాన్ నివాసులు కూడ ఎరుగని ఒక సాధారణ వ్యక్తి అల్లాహ్ తాలాతో ఏకాంతములో ప్రార్థించి అతని సహాయ, సహకార సంకేతము కొరకు నేటికి 52 సం॥ల క్రితం ఈ నగరము హుష్యార్‌పూర్ కు వచ్చినారని మీకు తెలిసిన విషయమే. 40 రోజులు ప్రజలతో దూరముండి అతను తన పోషకుని ప్రార్థనలో నిమగ్నమయ్యెను. 40 రోజుల ప్రార్థనలతో పోషకుడు అతనికి ఒక సంకేతము ఇచ్చెను. ఆ సంకేతమేమనగా నేను నీతో చేసిన వాగ్దానములను పూర్తి చేయుదును. నీ నామమును ప్రపంచ నలుమూలల వరకు చేరవేసెదను. ఆ వాగ్దానమును మరింత గొప్ప రీతిలో పూర్తి చేయుటకు నీకు ఒక సుకుమారుడు కూడ ప్రసాదించబడును. అతడు పలు ప్రత్యేక లక్షణములు పొందును. అతడు ఇస్లాం ను ప్రపంచ అంచుల వరకు చేర్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) భవిష్యవాణి ప్రకారము వారి సందేశమును ప్రపంచ అంచుల వరకు చేర్చు వాగ్దత్త సుకుమారుడు అల్లాహ్ తాలా సాక్ష్యముగా నేనే అని ప్రకటించుచున్నాను. ఇది ఒక గొప్ప భవిష్యవాణి. విశ్వాసులు దీనిని చూసి మా పోషకుడు సజీవుడన్న విశ్వాసముతో ఉప్పొంగుదురు. ఈ సందర్భంగా జమాఅతు సభ్యులకు తెలియజేయునదేమనగా అల్లాహ్ తాలా పాలనను ప్రపంచములో ఏర్పాటు చేయు బాధ్యత కలిగిన వ్యక్తి హస్తమున మీరు బైఅత్ చేసినారు. అందుకు మీ పై కూడ ఒక భారీ బాధ్యత మోపనైనది. ఆకాశములో అల్లాహ్ తాలా పాలన ఉన్నట్లు భూమి పై కూడ ఏర్పాటయ్యే వరకు మీరు ఊపిరి బిగబట్టుకొని శ్రమించగలరు."

(అల్‌ఫజల్ దినపత్రిక రబ్వా, 19 ఫిబ్రవరి 1956)

వాగ్దత్త సంస్కర్త భవిష్యవాణి తమరి గురించేనని తెలుపబడిన తర్వాత 12 మార్చి 1944 తేదీన లాహోర్‌లో నిర్వహించిన ఒక బహిరంగ సభలో ప్రచండుడైన ఏకైక అల్లాహ్ తాలా సాక్ష్యముగా ఇట్లు ప్రకటించిరి.

"లాహోర్ నగర వీధి నం.13, టెంపుల్ రోడ్డున ఉన్న బషీర్ అహ్మద్ న్యాయవాది గారి గృహములో నేనే వాగ్దత్త సంస్కర్త భవిష్యవాణికి ప్రతిరూపమని నాకు తెలుపనైనది. నేనే ఇస్లాం ప్రపంచ నలుమూలలు వ్యాపించుటకు, ఏకత్వము ప్రపంచములో ఏర్పాటగుటకు కారకుడను." (అల్‌ఫజల్ దినపత్రిక రబ్వా ముస్లిహ్ మౌవూద్ నం.18 నవంబర్ 1956)

5 అక్టోబర్ 1952 తేదీన అంతర్జాతీయ అహ్మదియ్య సంఘముకు ఒక మహిమాన్విత సందేశము పంపుతూ హుజూర్(అ)ఇట్లు ఉపదేశించిరి.

"వాగ్దత్త సంస్కర్త విశ్వవ్యాప్త ప్రఖ్యాతి గాంచునని, అతని నుండి జాతులు శుభములు పొందునని హజ్రత్ మసీహ్ మౌవూద్(అ) భవిష్యవాణి. అతని నామము భూమి అంచుల వరకు చేరుననగా అతని ద్వారా అహ్మదియ్య సంఘము ప్రపంచ నలుమూలలు వ్యాపించుటయే. వాస్తవముగా ఈ భవిష్యవాణిలో తహ్రీకె జదీద్ స్థాపన భవిష్యవాణి గలదు. ఈ విధంగా తహ్రీకె జదీద్ స్థాపన 1934 లో కాదు ఈ భవిష్యవాణి ద్వారా 1886 లోనే జరిగెను. అనగా 48 సం॥ల క్రితమే అల్లాహ్ తాలా దీనికి పునాది వేసెను. ఇంకా లోతుగా గమనించినచో 1348 సం॥లకు పూర్వమే తహ్రీకె జదీద్ స్థాపించబడినదని తెలియును. ఎందుకనగా

لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ كُلِّهٖ (الصّف:10)

అనగా ఇస్లాం సర్వ మతములను గెలుచుటకు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా (స.అ.స) ను పంపనైనదని అల్లాహ్ తాలా తెలిపెను. ఇది



హజ్రత్ మసీహ్, మహ్దీ కాలములో సంభవించునని విశ్లేషకులు వివరించినారు. ఈ భవిష్యవాణి కార్యరూపం దాల్చుటకు తహ్రీకె జదీద్ నిశ్చయముగా దోహదపడును. ఈ కార్యములో పాల్గొంటు తమ వాగ్దానమును నిలబెట్టుకుంటున్న ప్రతి అహ్మదీయుడు

لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ كُلِّهٖ (الصّف:10)

భవిష్యవాణి కనుగుణంగా మహా అదృష్టవంతుడగును. అతడు ఖాతమున్నబియ్యీన్ అవతరణ లక్ష్యమును ఛేదించువారిలో పాల్గొను వాడగును. ముహమ్మదీయ సైన్యములో అతని పేరు లిఖించబడును. వాగ్దానము చేసి ఆచరించని వాడు ఎంతో దురదృష్టవంతుడు. ఓ చిరంజీవులారా ! అహ్మదీయులైన మీలో ఏ ఒక్కరు కూడ ఇందులో పాల్గొనకుండా ఉండకూడదు. వాగ్దానము చేసి ఆచరించని వ్యక్తి కూడ ఉండకూడదు. అహ్మదియ్య సంఘములో చేరు ధైర్యము లేని సహృదయుడైన అహ్మదియేతర వ్యక్తి కూడ ఈ కార్యములో పాల్గొనుటకు వెనుకంజ వేయకూడదు."

(అల్‌ఫజల్ దినపత్రిక రబ్వా 21అక్టోబర్1952)

## హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (అ)
## శుభ, సత్య స్వప్నములు, దర్శనములు

వాగ్దత్త సుకుమారుని జననము కంటే ముందు 20 ఫిబ్రవరి 1886 తేదీన ఒక కరపత్రములో ప్రకటిత భవిష్యవాణి ఒకటి కాదు అనేక గొప్ప భవిష్యవాణీల సమూహము. ఈ భవిష్యవాణీలో వాగ్దత్త సుపుత్రుని గూర్చి తెలుపబడిన అనేక లక్షణాలలో ఒక లక్షణం "**మేము అతనికి మా ఆత్మ ప్రసాదించెదము**" అని కూడ వున్నది. దైవ గ్రంథాలలో

ఆత్మ ప్రసాదించడమనగా అల్లాహ్ సంభాషించునని అర్ధము. వాగ్దత్త సుపుత్రునితో అల్లాహ్ తాలా సంభాషించునని, విరివిగా రహస్య విషయాలు అతనికి ముందే తెలుపునని ఇచట సూచించనైనది. భవిష్యవాణిలో ప్రస్తావించిన మిగతా లక్షణములు పూర్తయినట్లు ఈ లక్షణము కూడా అత్యున్నత స్థాయిలో పూర్తయినదని సంఘటనలు సాక్ష్యముగా నిలిచినవి. సత్యస్వప్నములు, దర్శనముల ద్వారా మున్ముందు జరిగే అనన్య విషయాలు అల్లాహ్ తాలా తమరికి తెలిపినవి మీ జీవితములోనే సంభవించినవి. మిగిలినవి వాటి సమయమున తప్పక సంభవించును. ఇన్షాఅల్లాహ్. తహ్‌రీకె జదీద్ ఆరంభము, సువర్ణ భవిష్యవాణితో ముడిపడివున్న హుజూర్ (రజి) గారి పలు సత్యస్వప్నములు, దర్శనములు, భవిష్యవాణీల ప్రస్థావనే ప్రస్తుతము మా ఉద్దేశము.

నిస్సందేహంగా తహ్‌రీకె జదీద్ ఆరంభము కంటే ముందు వచ్చిన క్లిష్ట కాలము అహ్మదియ్య సంఘ చరిత్రలో ఒక మైలురాయి లాంటిది. షుద్ధి ఉద్యమం, జాతీయ, ముస్లిం సమాజ రాజకీయము, కాశ్మీర్ పీడితుల హక్కుల రక్షణలో అహ్మదియ్య జమాఅతు తలమునకలై నిస్వార్థ సేవలు అందిస్తున్నందుకు అహ్మదియ్య సంఘముకు వ్యతిరేకంగా కఠిన, ఘోరమైన ఆందోళనలు మొదలైనవి. అటువంటి సమయములో 'మజ్లిసె ఇహ్రార్', అసూయ, ఈర్ష్య కలిగిన పంజాబ్ ప్రభుత్వపు పలు అధికారులతో కుమ్మక్కై అహ్మదియ్య జమాఅతుకు విరుద్దమైన, విషపూరిత వాతావరణం సృష్టించుటకు పన్నిన పన్నాగాలు విచారకరమైనవి. మజ్లిసె ఇహ్రార్ తన అపవిత్ర కుయుక్తులకు కార్యరూపం దాల్చుటకై ఖాదియాన్‌కు ప్రక్కనున్న 'రజావా' గ్రామం నందు అక్టోబర్ 1934 లో ఒక సమావేశము ఏర్పాటు చేసి రెచ్చగొట్టే ప్రసంగాలు చేసెను. మజ్లిసె ఇహ్రార్ అసాంఘిక



సంకల్పముల విషయము పంజాబ్ ప్రభుత్వముకు తెలిసినను వారి కాన్ఫరెన్స్‌పై ఎలాంటి నిషేధం విధించకుండా పంజాబ్ పర్సనల్ లా అమెండ్‌మెంట్ యాక్టు 1932 సెక్షన్ (1/D)3 ప్రకారము అహ్మదియ్య జమాఅతు, వారి పవిత్ర నాయకునికి ప్రతికూలంగా అసమంజస, క్రూర ఆదేశాలు జారీ చేసినారు. ఇంతవరకే పరిమితం కాకుండా గుర్దాస్‌పూర్ జిల్లా మెజిస్ట్రేట్ గారు 30 జనవరి 1935 తేదీ నుండి 2 నెలల వరకు 144 సెక్షన్ ఖాదియాన్, పరిసరప్రాంతాలలో విధించినారు. దీనితో ఇహ్రార్, ప్రభుత్వము మధ్య కుదిరిన రహస్య ఒప్పందము బట్టబయలైనది. ఇటువంటి భయంకర, క్లిష్టమైన కాలములో తహ్‌రీకె జదీద్ లాంఛన ప్రకటనకంటే ముందు 4 నవంబర్ 1934 తేదీన ఖుత్బా జుమాలో హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా శుభవార్తలందించు తన 3 సత్యస్వప్నముల ను తెలుపుతూ ఇట్లు ఉపదేశించిరి.

"ఈ కష్టములు ప్రభుత్వ, ప్రజల ద్వారా వచ్చినను ఒకే కోవకు చెందినవి. చాలా చాకచక్యంగా వీటిని ఎదుర్కొనుట మన కర్తవ్యం. అందుకే నేను నిరంతరం ప్రార్థన చేస్తూ అతని ద్వారా శుభవార్తతో కూడిన సత్య దర్శనము పొందుతూ ఒక ఉద్యమం రూపొందించినాను. దానిని వచ్చే వారం ఖుత్బా జుమాలో వివరించడం ప్రారంభిస్తాను. ఇన్షాఅల్లాహ్."

"ఒక రోజు నేను ప్రత్యేక శ్రద్దతో ప్రార్థించిన తర్వాత నేను చూసినదేమనగా చౌధ్రి జఫ్రుల్లాహ్ ఖాన్ గారు వచ్చినారు. (అప్పుడు ఇంగ్లాండ్ నుండి తిరిగి రాలేదు.) నేను ఖాదియాన్‌లోని పాత రోడ్డులో వారిని కలిసినాను. కలవగానే వారు నాతో ఆలింగనమై ప్రేమానురాగంతో నా భుజము, ఛాతిని చుంబించుతూ నా రాజా ! నా శరీరము, ప్రాణము మీకై అంకితము. మీరు నా నుండే త్యాగము కోరినారా అని అంటున్నారు.

నేను అర్థము చేసుకొనినదేనగా జఫ్రుల్లాహ్ అనగా అల్లాహ్ తాలా తరపున వచ్చు విజయము. వారి నుండి త్యాగమనగా مَتٰى نَصْرُ اللّٰهِ (البقرة:215) 'అల్లాహ్ సహాయము ఎప్పుడు వచ్చును' సూక్తి. అల్లాహ్ తాలా సహాయము కై ప్రార్థించనైనది అని వచ్చెను. భుజము, ఛాతిని చుంబించడమనగా విద్యా, నమ్మక గొప్ప శక్తి అని భావము. రాజు అనగా విజయము విశ్వాసుని బానిస. అతనిని ఎవరు పరాజితులు చేయలేరు. శరీరము, ఆత్మ అనగా శారీరక త్యాగములు, ప్రార్థనల ద్వారా సహాయము. అల్లాహ్ దాసుల, దేవదూతల ద్వారా మాకు లభించును."

"రెండవ రోజు నేను ప్రార్థన చేయగా చూసినదేమనగా డా॥ ఫజ్లెకరీం గారు వచ్చిరి. నేను వారిని చాలా ఆప్యాయతతో కలిసితిని. మీకు వ్యతిరేకముగా ఎవరో ఫిర్యాదు చేసినారు. కాని అది అసత్యమని అన్నాను. ఫజ్లెకరీం అనగా దైవమని, సర్వ శక్తులు దైవాధీనంలోనే వున్నవని అర్థము. ఫిర్యాదులు అసత్యమనగా అల్లాహ్ తాలా మమ్ములను నిస్సహాయులుగా, నిరాశ్రయులుగా వదులునని అప్పుడు శత్రువులు దాడిలో సఫలమగుదురని ప్రజలు ఊహించినారని అర్థము. కాని ఇది అసత్యము. మా అల్లాహ్ వాగ్దానము భంగపర్చడు. అతని గూర్చి ఆరోపణలన్నియు అసత్యమైనవి."

"జుమా తర్వాత రాత్రి పడుకొనగా అర్థరాత్రి వేళ నేను పూర్తి స్పృహలో ఉండగా ఈ దృశ్యమును చూసినాను. ఒక వ్యక్తి వచ్చి తలుపు కొట్టగా నా భార్య బహుశా నాసిర్ అహ్మద్ తల్లి వెళ్ళి చూడగా సయ్యద్ వలియుల్లాహ్ షాహ్ గారు బహుకరించినారని ఒక వస్తువు ఇచ్చెను. సయ్యద్ వలియుల్లాహ్ షాహ్ గారు పంపినారంటూ గులాం నబీ గుల్‌గార్ (కాశ్మీర్ జమాఅత్ అధ్యక్షులు) ప్రకృతి ఆధారమైన ఈ మంచును



ఇచ్చినారని వారు దానిని తీసుకొచ్చి నాకిచ్చిరి. ఆ మంచు ఒక తెల్ల తువ్వాలతో చుట్టబడి, రెండు షేర్లకు సమానంగా ఒక ఇటుక ఆకారంలో వుంది. సత్యదర్శన స్థితిలోనే నేను మంచు పట్టుకొని ఇంత దూరం నుండి మంచు ఇంత సురక్షితంగా ఎలా వచ్చిందని ఆశ్చర్యపోతుంటాను. మంచు కరిగిపోయినట్లు తువ్వాలలో ఏమాత్రం తడి లేదు. దీని తాత్పర్యమేమనగా అల్లాహ్ తాలా తన ప్రియమైన ఒక దాసుని త్యాగమును స్వీకరించి సంతృప్తిపర్చును. వలియుల్లాహ్ పంపడం, గులాం నబీ తీసుకరావడం, రషీదా బేగం (నా పెద్ద భార్య పేరు) తీసుకోవడం, మహమూద్ చేతిలో పెట్టడం ఒక అద్భుత భావనతో కూడిన ఘట్టము. దీని వివరణకు ఇచట సమయము లేదు. ప్రకృతి మంచు అనగా ఆకాశము నుండి ఈ సంతృప్తి వచ్చునని, అది కరగకపోవడం అనగా ఆ సంతృప్తి తాత్కాలికమైనది కాదు, శాశ్వతమైనదని అర్థము."

"అలాగే నేడు నేను ఒక విందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు చూసితిని. అందు కొరకు నా భార్యలలోని ఒకరు పాత్రలను శుభ్రం చేయించి ఒక క్రమపద్ధతిగా పెట్టిస్తున్నారు. ఆ పాత్రలలో సున్నితమైన, అందమైన రంగులలో నున్న ఒక అద్దమును నేను చూసితిని. కొన్ని కటోరాలు, కొన్ని సురాయిలు, కొన్ని గ్లాసులు ఉన్నవి. అన్ని చాలా విలువైనవి. అటువంటివి లేదా అంత ఖరీదైనవి మా వద్ద లేవు. బహుశా అప్పుడు నేను వజూ చేసుకొని నమాజ్ కొరకు గదిలోకి వెళుతున్నాను. వాటి సౌందర్యము నన్ను ప్రభావితం చేసెను. అందుకు మన వద్దనున్న వివిధ రంగుల పాత్రలు కూడ వీటి మధ్యలో అలంకరించినచో ఇవి మరింత అందముగా కనిపించునని నా భార్యతో అంటాను. ఈ సత్యదర్శనము కూడ ఆనందము, విజయమును సూచించుచున్నది.

ఎందుకనగా అల్లాహ్ తాలా పవిత్ర ఖురాన్‌లో ఇట్లు ఉపదేశించెను.

اِنَّا اَعْطَيْنٰكَ الْكَوْثَرَ۔ فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ۔ اِنَّ شَانِئَكَ هُوَالْاَبْتَرُ۔ (سورۃ الکوثر)

అనగా "ఓ సందేశహరుడా నిశ్చయముగా నీకు మేము కౌసర్ ను ప్రసాదించివున్నాము. కనుక నీవు కృతజ్ఞతతో నీ ప్రభువును తరచుగా ఆరాధించుము. అతని కొరకే త్యాగములు చేయుము. నీ విరోధుడే మగ సంతానము లేనివారిగా నిరూపించబడునని నమ్ముము." (అల్‌కౌసర్) ఇంకా చాలా మందికి కూడ శుభవార్తలతో కూడిన సత్యదర్శనములు అందుచున్నవి. అభివృద్ధి, విజయ శుభవార్తలు మనకు అందినవి. అల్లాహ్ కోరినచో అవి మనకు లభించును. కాని అల్లాహ్ సంప్రదాయం ప్రకారం వాటిని పొందాలంటే త్యాగాలు సమర్పించవలసియుండును. శాసన ఆదేశాలను బట్టి పలు ప్రయత్నములు కూడ చేయవలెను."

అలాగే తహ్‌రీకె జదీద్ 12 వార్షికోత్సవ ప్రకటన సందర్భంగా 23 నవంబర్ 1945న ఖుత్బా జుమా ప్రసంగంలో తమ 2 శుభవార్తలు కలిగిన సత్యదర్శనములను వివరించుతూ హుజూర్ ఇట్లు పేర్కొనిరి.

"ఈ బాధాకర, కఠినమైన కాలములో అల్లాహ్ తాలా నాకు అనేక రహస్య విషయములు తెలిపెను. వాటి ప్రకారము అల్లాహ్ తాలా శుభముల పరంపర సంచలనాత్మక రీతిలో ప్రపంచముపై బహిర్గతమగునని మేము విశ్వసిస్తున్నాము. అల్లాహ్ తాలా మన సహాయముకు అన్ని ఏర్పాట్లు సిద్దము చేసినందున ఇప్పుడు మనము శ్రమించినచో సామెత 'రక్తపు మరకతో త్యాగధనులలో చేరినవార'గుదుము. ఇస్లాం ప్రచురణకు ఊహకందని అనేక ఏర్పాట్లు అల్లాహ్ చేయునని మా అపార నమ్మకం."

"మూడు నాలుగు రోజుల క్రితం ఒక సత్యదర్శనములో నేను అరబ్బు దేశమునందు ఒక మోటర్‌సైకిల్ పై స్వారీ చేస్తున్నట్లు చూసినాను.



బహుశా మియా షరీఫ్ అహ్మద్ గారి మరో మోటర్‌సైకిల్ ప్రక్కకే వున్నది. కాశ్మీర్‌లోని పహల్‌గాం, పాలంపూర్ మాదిరిగా కొన్ని శిఖరములతో కూడిన పర్వతముల ప్రాంతముగా నున్నది. నా మోటర్ విశ్రాంతి భవనము వైపు వెలుచున్నది. భవనము వద్ద మోటర్ నుండి నేను దిగగానే నలుపు, ఎరుపు రంగు గల పలు అరబ్బులు నా వద్దకు వచ్చినారు. నేను విశ్రాంతి భవనమువైపు వెళుతూ లోనికి రండి అక్కడ చర్చించుకుందామని అన్నాను. లోనికి ప్రవేశించగానే వంటకాలు వడ్డించి, కుర్చీలు పరచబడినవి. ఎవరో ఆంగ్ల ప్రయాణికుల కొరకు ఈ ఏర్పాట్లని భావించి, నేను వేరే గది వైపు ముందుకు వెళ్ళాను. అక్కడ నేల పై కొన్ని ఫలములు, మిఠాయిలు స్వాగతం పలుకుతున్నవి. అరబ్బు గృహముల ఆచారం ప్రకారం కూర్చొను ఏర్పాట్లున్నవి. వారిని అక్కడ కూర్చొమ్మని చెప్పి ఈ ఏర్పాట్లు మా కొరకని భావించాను. వారు అక్కడ కూర్చొని ఫలాలను అందుకోబోతుండగా నేను నిద్రలేచాను. అరబ్బు దేశాలలో కూడ అహ్మదియ్యా సంఘము ప్రాచుర్యము పొందునని ఈ సత్యదర్శముతో నేను భావించుచున్నాను."

"అలాగే కీర్తిశేషులు మీర్ ఖాసిం అలి గారు వచ్చినట్లు నేను సత్యదర్శనములో చూసినాను. వెచ్చని కోట్, ప్యాంటు ధరించి వారు బలమైన యువకునిలా కనిపించుచున్నారు. ఖాసిం అలిలో కూడ అరబ్ సూచనలే కనిపిస్తున్నవి. ఖాసిం అనగా పంచువాడు, అలి అనగా గొప్ప స్థాయి గలవాడు. మీర్ ఖాసిం అలి గారు సయ్యద్ వంశీయులు. కావున అతి వేగంగా అహ్మదియ్యా సంఘమును స్వీకరించే రోజులు సమీపములోనే ఉన్నవి. వారు ఇటు వైపు తిరుగుటకు అల్లాహ్ తాలా ఏర్పాట్లు చేసియున్నాడు. ఎక్కడెక్కడ అహ్మదియ్యా సంఘము వ్యాపించుటకు పరిస్థితులు సానుకూలంగా వున్నయో అల్లాహ్‌కే తెలుసు. అల్లాహ్ తాలా

పై దృఢ సంకల్పముతో తహ్‌రీకె జదీద్ 12వ వార్షికోత్సవ ప్రకటన చేయుచున్నాను. ముందుకు సాగుము, అహ్మదియ్య, ఇస్లాం కై ధనము త్యాగము చేయగలరని మిత్రులను కోరుచున్నాను. మనము ప్రారంభించిన కార్యము అల్లాహ్ తాలా దయ, కరుణతో విజయవంతమైనదని మన మరణ సమయమున మనం సంతోషించవచ్చును."

(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 17 డిశంబరు 1945)

## తహరీకె జదీద్ గూర్చి అద్భుత భవిష్యవాణీలు

తహ్‌రీకె జదీద్ మూలంగా అల్లాహ్ తాలా ప్రత్యేక సహాయ, సహకారముతో జమాఅత్‌కు లభించనున్న అసాధారణ ప్రగతిని సూచించే పలు అద్భుత భవిష్యవాణీలను కూడ హుజూర్ (రజి) తెలిపినారు. అవి తమ నిర్ణీత కాలములో ఆశ్చర్యకరంగా పూర్తయినవి. ఈ సృష్టి మనుగడ సాగునంత వరకు వాటి సానుకూల సత్ఫలితాలు వెలువడును. ఇహ్రారి ఉద్యమం ఇంకా యవ్వన దశలో ఉండగా, వారు ప్రభుత్వ సహకారముతో అహ్మదియ్య జమాఅతును అంతమొందించుటకు ప్రణాళికలు సిద్దము చేయుచుండగా అల్లాహ్ తాలా సంజ్ఞతో 2 నవంబర్ 1934న జుమా ప్రసంగంలో పూర్తి సంకల్పంతో ఇట్లు ఉపదేశించిరి.

"మేము హింసకు పాల్పడము, ప్రభుత్వ కార్యక్రమాలకు భంగం కలిగించము, ప్రభుత్వ చట్టాలను గౌరవించెదము, అయినను అహ్మదియ్య సంఘము మాపై మోపిన బాధ్యతలన్నింటిని మేము నెరవేర్చెదము. అల్లాహ్ అతని ప్రవక్త స.అ.స నియమించిన కార్యములను పూర్తి చేయుదుము. ఎట్టి పరిస్థితిలోను మా కార్యము జయమునొందును. అహ్మదియ్య పడవ నాయకుడు దానిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చును. ఇది నా విశ్వాసము.



దీనిని నేను దృఢంగా నమ్మెదను. అహ్మదియ్య సంఘము అతిత్వరలో లేదా త్వరలో ఈ విషయములో తప్పక విజయము సాధించి తన సత్యమును నమ్మించి తీరును."

(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 11 నవంబరు 1934)

మరోచోట ఇట్లు వ్యాఖ్యానించిరి.

"ఈ సంక్షోభ ఫలితాలు జమాఅతుకు ఎంతో ఉపయోగకర, ప్రగతి కారణమగునని అల్లాహ్ తాలా నాకు తెలిపెను."

(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 17 ఫిబ్రవరి 1934)

మరోచోట ఇట్లు ప్రసంగించిరి.

"నాకు నా జమాఅతుకు అల్లాహ్ విజయమందించును. ఎందుకనగా అల్లాహ్ నన్ను నిలిపిన దారి విజయదారి. జయము వైపు తీసుకువెళ్ళే విద్య నాకు అందించనైనది. సఫలమయ్యే మార్గాలు అతడు నా వశపరచెను. అందుకు భిన్నంగా మా శత్రువుల పాదాల క్రింది నుండి భూమి కదులుతుంది. వారి ఓటమి వారి వద్దకు వస్తున్నట్లు నేను తిలకించుచున్నాను. వారు ఎంత అధిక పన్నాగాలు పన్నుచున్నారో, తమ విజయ నినాదాలు చేస్తున్నారో అంతే వేగంగా వారి మరణం నాకు స్పష్టంగా కనిపించుచున్నది."

(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 30 మే 1935)

ఈ విశిష్ట, వైభవ భవిష్యవాణీల ప్రకారం అల్లాహ్ తాలా ఆశ్చర్యకర రీతిలో పరిస్థితులను తారుమారు చేసెను. ముస్లిములకు ఇహ్రార్ చేస్తున్న ద్రోహం కొన్ని మాసాలలోనే మస్జిద్ షహీద్ గంజ్ లాహోర్ వివాదం ద్వారా బహిర్గతమైనది. వారి పన్నాగాల భవనము చూస్తుండగానే నేలమట్టమైనది. మరో ప్రక్క ప్రతి సక్రమ, అక్రమ కార్యములో

లోపాయికారి సహాకారం అందిస్తున్న ఆంగ్ల ప్రభుత్వము కూడ ద్వితీయ ప్రపంచ యుద్ధములో ఓటమి చవిచూసింది. అందుకు ఫలితంగా వారు భారత దేశమును కూడ వదిలిపోవలసి వచ్చెను. కాని ఎంత విశ్వాసపూరితంగా అల్లాహ్ తాలా సహాయ, సహాకారం అహ్మదియ్య జమాఅతుకు లభించినదో పోల్చిచూస్తే తెలియునదేమనగా నాడు ఇహ్రార్ కుట్ర కంటే ముందు లండన్, షికాగో, మారీషస్ మూడు విదేశాలలో మాత్రమే అది స్థాపించబడెను. నేడు అల్లాహ్ తాలా కరుణతో 198 దేశాలలో వ్యాపించినది. అల్హందులిల్లాహ్.

తహ్రీకె జదీద్ ప్రారంభమై కష్టంగా 3 సంవత్సరాలు గడవనే లేదు 2వ ప్రపంచ యుద్ధము ముంచుకొచ్చింది. అందువలన ఐరోపా దేశాలలో ఇస్లాం ప్రచార కార్యక్రమాలు స్తంభించిపోయినవి. ఇటువంటి నిరాశ కాలములో అల్లాహ్ తాలా ఆదేశము మేరకు తమరిట్లు పేర్కొనిరి.

"1942 లేదా 1944 వరకు ప్రస్తుత అడ్డంకులు కొనసాగునని పలు భవిష్యవాణీల ద్వారా తెలియుచున్నది. ఆ తర్వాత అల్లాహ్ తాలా పరిస్థితులను మార్చును. అప్పుడు కొన్ని అడ్డంకులు తొలగిపోవును. అప్పటి వరకు పలు సంకేతములు వెలువడినందుకు పలు చోట్ల ప్రచార నిబంధనలు సడలింపబడును. అప్పుడు జమాఅతు అతివేగంగా వృద్ధి చెందును." (జుమా ప్రసంగము 7 జనవరి 1938)

ఇదే క్రమంలో ఫిబ్రవరి 1943 లో ఇట్లు ప్రసంగించిరి.

"ఎప్పుడు ఏ ఏ విధంగా ఇస్లాం, అహ్మదియ్య విజయ ద్వారాలు తెరచుకొనునో అల్లాహ్ కే తెలుసు. కాని ప్రస్తుతము బహిరంగపర్చలేని ఒక అంశము ద్వారా 45వ సంవత్సరము ఇస్లాం, అహ్మదియ్య కొరకు కీలకమైనదని నేను భావించుచున్నాను."



(అల్ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 7 ఫిబ్రవరి 1943)

హుజూర్ (ర) గారి ఈ 2 భవిష్యవాణీలు నియమిత సమయములో అక్షరాల పూర్తయినవి. 2వ ప్రపంచ యుద్ధము 1939 లో ప్రారంభమై 1945 ఆరంభములో ముగిసినది. ఇలా ఇస్లాం ప్రచారకులను విదేశాలకు పంపే అవకాశం మరల లభించినది. 17 ఆగస్టు 1945 తేదీన ప్రకృతిపర యుద్ధము ముగిసినది ఇప్పుడు ఆధ్యాత్మిక యుద్ధముకు తెరలేచినదని ప్రకటించిరి. 9 మందితో ఇస్లాం ప్రచారకుల ప్రధమ బృందం 1 సెప్టెంబర్ 1945న ఖాదియాన్ నుండి పయనమైనది. ఈ బృందం అతి కొద్ది సంవత్సరాలలోనే స్పెయిన్, ఫ్రాన్స్, స్విట్జర్ల్యాండ్, హాలేండ్, జర్మనీలో తమ కార్యాలయాలను తెరిచెను. ప్రపంచవ్యాప్తంగా ఈ విషయము చర్చనీయాంశమైనది. ఐరోపా లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. నైరూబీ (తూర్పు ఆఫ్రికా) కు చెందిన ప్రఖ్యాత దినపత్రిక "Daily Chronical" 5 జూలై 1948 తేదీన ఇట్లు ప్రచురించినది.

"ప్రచారకుల రాకపోకల విషయములో యదార్థమమేనగా అహ్మదియ్య జమాఅతు ప్రచారకులు గాలి పయన దిశనే మార్చివేసిరి. గతంలో క్రైస్తవ ప్రచారకులు పడమర నుండి తూర్పుకు వెళ్ళేవారు. కాని ఇప్పుడు ఇస్లాం ప్రచారకులు తూర్పు నుండి పడమరకు వస్తున్నారు. ఈ ఇస్లాం వైపు ఆహ్వానించువారు నేడు ఇస్లాం విద్యలను ఐరోపాలో వ్యాపింప చేయుటకు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేయుటలో తలమునకలై వున్నారు."

పవిత్ర భూమి హిస్పానియా (స్పెయిన్) లో ప్రత్యేకంగా అహ్మదియ్య కేంద్ర స్థాపన గురించి భవిష్యవాణి రూపంలో తన దృఢ సంకల్పమును వివరించుతూ తన ఒక ఉద్వేగభరిత ప్రసంగంలో 17 ఏప్రిల్ 1944 తేదీన ఇట్లు తెలిపిరి.

"నాకు నచ్చిన ఇస్లాం చరిత్ర సంఘటనలలోని ఒకటి ఏమనగా హిస్పానియా కమాండర్ బహుశా అబ్దుల్ అజీజ్‌కు చెందిన సంఘటన. స్పెయిన్‌లో ముస్లిములు బలహీనులైన తర్వాత వారి అధీనములో కేవలం ఒక కోట మాత్రమే మిగిలి ఉండగా అప్పుడు కోట బయట ఒక లక్ష సైన్యము వుండెను. అతడు ఒక్కడే ఖడ్గము తీసుకొని బయటకు వచ్చి దాడి చేసెను యుద్ధము చేస్తుండగానే ప్రాణాలు వదిలెను....అతని రక్తపు ఒక్కొక్క బొట్టు రండి వచ్చి నా రక్తంకు ప్రతీకారం తీర్చుకొనండని మనల్ని పిలుస్తుంది. ఆ కమాండర్ రక్తపు చుక్కల పిలుపు, ఈ అడవులలో సంచరిస్తున్న అతని ప్రాణము ఆకర్షణ వలన సత్యమైన ముస్లిములు మరల స్పెయిన్ వచ్చి అక్కడ ఇస్లాం జెండా ఎగురవేయు రోజులు దూరములో లేవు. అతని ఆత్మ నేడు కూడ మనల్ని రమ్మంటున్నది. ఓ విశ్వాస త్యాగధనుడా ! నీవు వంటరి వాడవుకాదు. హజ్రత్ ముహమ్మద్ స.అ.స ధర్మ నిజమైన సేవకులు ఎదురు చూస్తున్నారు. అల్లాహ్ తాలా ఆజ్ఞ రాగానే వారు దీపపు పురుగుల్లా ఈ దేశములో ప్రవేశించి అల్లాహ్ తాలా కాంతిని వెదజల్లెదరని మన ఆత్మలు కూడ అతనికి సమాధానమిచ్చు చున్నవి." (అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 6 నవంబర్ 1944)

తర్వాత తహ్రీకె జదీద్ కే ఈ అదృష్టము దక్కినది. దీని జీవిత సమర్పితుడు గౌ॥ ముహమ్మద్ షరీఫ్ గుజ్రాత్ గారు వయా లండన్ 1946 లో హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా సంకల్పమును పూర్తి చేయుటకు స్పెయిన్ వెళ్ళి, అచట ఇస్లాం ప్రచారమును ప్రారంభించినారు. వారి తర్వాత గౌ॥ కరమ్ ఇలాహి గారికి ఈ బాధ్యత అప్పగించనైనది. తహ్రీకె జదీద్ కు చెందిన శ్రామికులైన ఈ ఇరువురు రాత్రింబవళ్ళు శ్రమించడంతో కలుషితమైన స్పెయిన్ వాతావరణం ఇస్లాం ప్రచారం



కొరకు సానుకూలంగా మారడం మొదలైంది. తృతీయ ఖలీఫా గారి హయాంలో ఖుర్తుబా నుండి 22 మైల్ల దూరంలో జాతీయ రహదారిపై నున్న పేడ్రూఆబాద్ పట్టణములో ఒకటిన్నర ఎకరం స్థలం కొనుగోలు చేయనైనది. 9 నవంబర్ 1980 తేదీన హజ్రత్ మసీహ్ తృతీయ ఖలీఫా గారు అందులో తన పవిత్ర హస్తముతో 'మస్జిద్ బషారత్' శంకుస్థాపన చేసినారు. 700 సంవత్సరముల విరామం తర్వాత ప్రపంచవ్యాప్తంగా తరలి వచ్చిన 5 వేల ఏకారాధకుల సమక్షములో ఇస్లాం కళాఖండాలకు దర్పణంగా నిర్మిత మహాగొప్ప మస్జిద్ ను హజ్రత్ మసీహ్ చతుర్థ ఖలీఫా గారు వైభవంగా ప్రారంభించినారు. అల్లాహ్ తాలా దయ వలన నేడు స్పెయిన్‌లోని వివిధ నగరాలలో మన స్థిరమైన శాఖలు ఏర్పాటైనవి. అల్‌హందులిల్లాహి అలా జాలిక్. (అనగా సర్వ ప్రశంసలకర్హుడు అల్లాహ్‌యే.)

హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా గారితో పాటు జమాఅతుకు చెందిన ఇతర సత్యవంతులకు కూడ తహ్రీకె జదీద్ ఒక ఉన్నత, శుభప్రద కార్యమని నిరంతరం అల్లాహ్ తాలా అనేక సత్యస్వప్నముల, దర్శనముల ద్వారా శుభవార్తలు అందించినాడు. క్లుప్తంగా వీటిని ప్రస్తావిస్తూ హుజూర్ (రజి) గారు ఇట్లు తెలిపిరి.

"సేవ చేయువారి ఒక వర్గంను అల్లాహ్ తాలా సిద్దపరచదలచెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి భవిష్యవాణీల తో స్పష్టమైనది. చాలా మంది స్వప్నములు దీనిని బలపరచినవి. వందలాది మందికి దీని గురించి దైవవాణీ అందినది. అయినను ఇందులో పాల్గొనకపోవడం అత్యంత దురదృష్టకరం." (జుమా ప్రసంగం, 27 జనవరి 1939) ఇదియును తెలిపిరి.

"ఈ కార్యము అనుగ్రహముతో కూడినదని పాతికకు పైగా సత్యస్వప్నములు, దైవవాణీలు అందినవి. హజ్రత్ ముహమ్మద్ స.అ.స. ఈ కార్యము శుభమైనదని పలువురిని ఆదేశించినారు. మరికొందరికి ఈ కార్యము మంగళమైనదని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తెలిపినారు. ఇంకొందరికి ఈ కార్యము ప్రయోజనకరమని దైవవాణీలు అందినవి. క్లుప్తంగా ఈ కార్యము క్షేమకరమని పాతికకు పైగా సత్యదర్శనములు, సువార్తవాణీలు సాక్ష్యమిచ్చినవి." (ఖుత్బా జుమా 15 డిశంబర్ 1939)

హుజూర్ (రజి) గారి ఆదేశాల నేపథ్యంలో పాఠకుల విశ్వాసం, అవగాహన రెట్టింపగుటకు పలువురు సత్యమూర్తుల సత్యస్వప్నములు, దర్శనములను అవసరమున్న మేర ఇచట ప్రస్తావించితిమి.

## హజ్రత్ మౌలానా గులాం రసూల్ రాజేకీ (రజి)

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అనుచరులలో ఒకరైన హజ్రత్ మౌలానా గులాం రసూల్ రాజేకీ (రజి) గారు అందరికి సుపరిచితులే. వారు గొప్ప ధర్మ విద్వాంసులు, సత్యదర్శనములు పొందువారు, సత్యమూర్తి, అధికంగా ప్రార్థించువారు. వారి జీవిత విషయాలు 'హయాతె కుద్సీ' పేరున 5 సంపుటిలలో పుస్తక రూపంలో ముద్రించనైనవి. విశ్వాసపూరిత ఒక పెద్ద సత్యస్వప్నమును వారు "నా ధమని గూర్చి నా సత్యస్వప్నము' అను శీర్షికతో ఇట్లు వివరించిరి.

"పిషావర్ నగరములో ఉండగా నేను 1950 లో ఒక సత్య స్వప్నము చూసినదేమనగా నేను ఖాదియాన్‌లో ఉన్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) బ్రతికే వున్నారు. వారు పలు అత్యవసర కార్యములలో నిమగ్నమైవున్నట్లు కనిపిస్తున్నారు. స్వర్గములో హుజూర్ స.అ.స స్థానము చాలా ఉన్నతమై వుండును. కాని మేము మా స్థాయిని బట్టి క్రింది స్థానము



లో వుందుము. కావున స్వర్గములో హుజూర్ స.అ.స గారిని సందర్శించు భాగ్యము ఎలా పొందగలమని హజ్రత్ ముహమ్మద్ స.అ.స ను ఒక అనుచరుడు ప్రశ్నించెను. అప్పుడు اَلْمَرْءُ مَعَ مَنْ اَحَبَّ అనగా మనిషి తను అభిమానించిన వారితోనే వుండునని హజ్రత్ ముహమ్మద్ స.అ.స బదులిచ్చిరి. నేను స్వప్నంలోనే ఈ సంఘటన తెలిపి మీ అనుచరులకు కూడ హజ్రత్ ముహమ్మద్ స.అ.స అనుచరుల మాదిరిగానే మీ సమీపంలో స్థానము లభించునా అని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను అడిగినాను. అప్పుడు హఠాత్తుగా దృశ్యము మారిపోయింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కాలము బదులు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ హయాం ప్రత్యక్షమైనది. హుజూర్ గారి తహ్రీకె జదీద్ లో పాల్గొని గొప్ప త్యాగములు సమర్పించిన వారు اَلْمَرْءُ مَعَ مَنْ اَحَبَّ ప్రకారము సామిప్యము పొందెదరు. వారు స్థిర చరాస్తులు ధార్మిక అవసరాల నిమిత్తం సమర్పించినచో ఒక ప్రక్క اَلْمَرْءُ مَعَ مَنْ اَحَبَّ స్థానము పొందుదురు. మరొ ప్రక్క వారి త్యాగము, సత్కర్మల ఫలితంగా అల్లాహ్ తాలా తన శక్తిని ప్రదర్శించును. నైరాశ్య పరిస్థితులను మార్చి జీవనాధార నూతన మార్గాలను తెరచి అహ్మదియ్య కేంద్రముకు తిరిగి వచ్చే అవకాశం అందించును. ఇటువంటి సత్యమూర్తుల వలన తన శక్తిని బహిర్గతపర్చును. అల్లాహ్ మార్గములో అంతమయ్యే ఆ ప్రేమికులలో మనము కూడ స్థానము పొందుగాక ! ఆమీన్"

(హయాతె ఖుద్సీ సంపుటి 5 పుట 113 నుండి115)

## హజ్రత్ షేక్ యాకూబ్ అలి ఇర్ఫానీ (ర)

"తహ్రీకె జదీద్ ద్వితీయ కాలపు రెండవ వార్షిక ప్రణాళికల (అవసరాల) ను హుజూర్ అయ్యదహుల్లా తాలా వెల్లడించినట్లు తెలిసినది. అవి ఇంకా ఇక్కడికి చేరలేదు కాని వాటి కై నిరీక్షించడం సబబు కాదని

భావిస్తు, ధన ప్రణాళికలో ఈ సం॥ 500/- రూ॥ అందించెదనని అల్లాహ్ తాలా పై నమ్మకంతో నేను మీకు తెలుపుచున్నాను. ఇది గత సం॥ కంటే 25% అధికం. నా ఉపకారియైన అల్లాహ్ తాలా ఈ చందా సకాలంలో అందించే అనుగ్రహం కలిగించునని నేను విశ్వసిస్తున్నాను. నేటి రాత్రి నేను స్వప్నము చూసిన తర్వాత మొదటి పని ఈ ఉత్తరం రాయడమే. ఒక పెద్ద సమూహమును చూసినాను. నా పెద్ద సోదరులు గౌ॥ షేక్ ఇస్మాయిల్ సర్‌సావీ నా వద్ద కూర్చున్నారు. నేను మిమ్ములను గట్టిగా పిలిచినాను. మీరు నా వద్దకు వచ్చినారు. నా చందా ఈ సం॥ కొరకు ఇంత వ్రాయండని చెప్పినాను. అంతలోనే హజ్రత్ అఖ్దస్ గారి హైద్రాబాద్ పర్యటన విషయాలను తెలుపుతూ ఇది ఇష్టపూరిత కార్యమైనందున పాల్గొనుటలో నిర్లక్ష్యం తగదని అన్నాను. నేను వెనుకంజ వేయదలచు కోలేదు. అప్పుడు నేను వెంటనే ప్రకటిస్తానని హుజూర్ నాతో ఉపదేశించిరి. విశ్వాసుని అడుగు ముందుకు సాగాలే తప్ప వెనుకకు కాదని నా నమ్మకం. మనమెంత ? మన త్యాగాల విలువెంత ?. దీనిని త్యాగమనడానికి మనసు ఒప్పుకోవడం లేదు. హజ్రత్ అమీరుల్ మోమినీన్ దీని ద్వారా మనపై ఉపకారము చేసినారని నమ్ముతాను. అల్లాహ్‌ను పొందు, జీవితము సాఫల్యమగు సన్మార్గము మనకు చూపినారు."

(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 4 డిశంబర్ 1938)

## హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహ్మాన్ జట్ (ర)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ (అ) అనుచరులలో, జమాఅతు గొప్ప విద్వాంసులలో హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహ్మాన్ జట్ (ర)ఉన్నత స్థానము పొందినారు. 21 సెప్టెంబర్ 1951 తేదీన మస్జిద్ అఖ్సా ఖాదియాన్‌లో



జుమా నమాజు కంటే ముందు హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా (ర) 7 సెప్టెంబర్ నాటి జుమా ప్రసంగం చదివి వినిపించిరి. అందులో తహ్రీకె జదీద్ చందాల గురించి హుజూర్ గట్టి ఆదేశాలిచ్చిరి. జుమా నమాజ్ తర్వాత హజ్రత్ మౌల్వీ గారు తమ ఒక క్రొత్త స్వప్నము తెలిపిరి.

"ఈ (స్వప్నము)లో తహ్రీకె జదీద్ చందా పట్ల విశిష్ట శ్రద్ధ చూపవలెనని నాకు ప్రత్యేక ఆదేశమివ్వనైనది. నా ద్వారా దర్వేషులందరికి కూడ ఇందులో ఆదేశమున్నది. హజ్రత్ అఖ్దస్ జుమా ప్రసంగం విన్న ప్రతి ఒక్క ఖాదియాన్ నివాసి తనను ఉద్దేశించే ఈ జుమా ప్రసంగమని భావించి తహ్రీకె జదీద్ ధన త్యాగములో సంతోషంగా పాల్గొని ముందుకు సాగవలెనని (తెలుపనైనది)."

(అల్‌ఫజల్ దినపత్రిక లాహోర్ 6 అక్టోబర్ 1951)

## పేరు తెలుపని ఒక సత్యవంతుని శుభ స్వప్నము

గౌ॥ ఆర్థిక కార్యదర్శి తహ్రీకె జదీద్ ఖాదియాన్ గారు ఇట్లు వ్రాసిరి. "తహ్రీకె జదీద్ 5వ వార్షిక వాగ్దానాల జాబితా తో హుజూర్ అయ్యదహుల్లాహు తాలాకు ఉత్తరములు అందుతున్నవి. అందులో చాలా మంది తమ సత్యస్వప్నములను వ్రాసి పంపినారు. అన్నిటిని ప్రచురించడం అసాధ్యం. తాను, తన కుటుంబం మొత్తం చాలా ఉన్నత, స్వచ్ఛమైన స్థితిగల, ధార్మిక సేవలలో ముందుండే ఒక అహ్మదీయుడు తన పేరు తెలుపుటకు ఇష్టపడలేదు కనుక వారి పేరు వ్రాయడం లేదు. వారిట్లు తెలిపిరి.

"ఒక రోజు ఫజర్ నమాజ్ తర్వాత నేను నిద్రకు ఉపక్రమించాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి ఒక ఆశ్చర్య పద్యము చదువుచున్నాను.

ఒకే పదములోని అంశమును స్వప్నములో మరల మరల చదువుచున్నాను. 'నాకు రెండు రకాల ఆత్మలు ప్రసాదించనైనది. ఒకటి మార్గమధ్యలో అలసిపోనిది. రెండవది అలసిపోవునది.' ఆ తర్వాత మేలుకొంటిని. కొన్ని క్షణాలలో మళ్ళీ నిద్ర వచ్చెను. అప్పుడు నేను ఈ పదమును జపించినాను. 'సంపూర్ణ ప్రేమికులు, ప్రయాణికులు' ఈ రెండు సందర్భాలలో ఇది **తహ్రీకె జదీద్** చందా గురించేనని గట్టిగా ఆలోచన కలుగుతుంది. అలాగే '**ప్రకృతిలో తహ్రీకె జదీద్ ప్రభంజనం**' అని తెలుస్తుంది. ఇంతలోనే ఒక జాబితా సిద్ధమైనది. ఒక వ్యక్తి సాధురాం, మాస్టర్ అబ్దుల్ అజీజ్ గార్లు అహ్మదీయులతో సంతకాలు సేకరించుచున్నారు. నా దగ్గరికి తీసుకరాగానే ప్రధమ పేరు 'రహ్మత్ ఖాన్' అని వుంది. నా పేరు ఎక్కడ లేదు. అప్పుడు నేను చాలా ఆందోళన చెంది అందరికంటే ముందు నా పేరు ఉండవలెను, జమాఅతు అధ్యక్షుడే వెనుకబడినచో ఇతరులకెట్లు మార్గదర్శకుడగునని అన్నాను. ఈ అందోళనలోనే మేలుకొంటిని. నేను దు:ఖములో మునిగిపోయి పశ్చత్తాపపడుచుండగా మరల నిద్రలోకి జారుకున్నాను. అప్పుడు ఎవరో ఒకరన్నట్లు లేదా నాకే ఆలోచన కలిగింది. నీవు నీ చందా కట్టినవుకదా? నీ పేరు ముద్రించకూడదని నీవే హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తాలా కు విన్నవించుకొంటివి. ఇప్పుడెందుకు అందోళన చెందుతున్నావు."

(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 18 డిశంబర్ 1938)

## గౌ॥ సతీమణి బాబూ ఈరాపుల్లాహ్ సర్‌హద్ గారు

గౌ॥ బాబూ ఈరాపుల్లాహ్ సర్‌హద్ గారు తన సతీమణి స్వప్నము క్రింది విధంగా వ్రాసి హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా గారికి పంపినారు.

"తహ్రీకె జదీద్ చతుర్ధ సం॥ర వాగ్దానాల సమయం ముగిసింది.



నా సతీమణి ఒక స్వప్నము వలన తహ్రీకె జదీద్ లో చేరుటకు సిద్ధమైంది. గడువు ముగిసిన తర్వాత వాగ్దానము చేయుచున్నందున దీనికి హుజూర్ అనుమతి అవసరముంది. తన స్వప్నము నా సతీమణి నాకు ఈ విధంగా వినిపించెను. 'ఒక సందర్భమున నేడు సిద్ధమయ్యే దినము కావున (నూతన) దుస్తులు ధరించమని నేను ఆమెను అంటున్నాను. నేను నా దుస్తులు వేసుకున్నాను. అవి పాతవి కాదుకదా? అంటే నేను వేరే దుస్తులు ధరిస్తానని ఆమె బదులిచ్చెను. నేను సిద్ధమయ్యాను, వెళుతున్నాను. నీ ఆ దుస్తుల అవసరం నాకు లేదని తెలిపినాను.'

నేను ఆ రోజులలో అనారోగ్యముతో బాధపడుతుంటిని. అందుకే నేను చనిపోతాను, ఆమె మిగులుతుందని నా భార్య భావించెను. ప్రత్యేక దుస్తులనగా పరలోక దుస్తులని అనుకొనెను. కాని నేను ఆరోగ్యం పొందిన తర్వాత ఈ స్వప్నము తహ్రీకె జదీద్ గురించేనని, ప్రత్యేక వస్త్రమనగా తహ్రీకె జదీద్‌లో ప్రవేశమని భావించెను." ఈ ఉత్తరం పై హుజూర్ "స్వప్నము కాబట్టి ఆమోదించనైనది. అల్లాహ్ తాలా అంగీకరించుగాక!" అని వ్రాసిరి. (అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 26 అక్టోబర్ 1938)

ఇహ్రార్ పిలుపు యవ్వన దశలో ఉండగా అల్లాహ్ తాలా విశిష్ట ఆజ్ఞతో తహ్రీకె జదీద్ ప్రారంభమైన విషయము విధితమే. ఇహ్రార్ సభ్యులు ఖాదియాన్, అహ్మదియ్య సంస్థ పునాది ఇటుకలను పెకిలి వేస్తామని ఆకాశాన్నంటే ప్రకటనలు చేస్తుండెను. ఇటువంటి సంకట పరిస్థితులలో తహ్రీకె జదీద్ అద్భుత శుభకరమని వందలాది సత్యస్వప్నముల, దర్శనముల ద్వారా జమాఅతులోని అనేక సత్యమూర్తుల కు అల్లాహ్ తాలా సూచించెను. అటులనే మజ్లిసె ఇహ్రార్ అవమానము, ఓటమికి గురగునని సభ్యులకు స్వప్నములలో తెలుపబడెను. ఈ కోవకు

చెందిన పలు స్వప్నములను క్రింద ప్రస్తావించడం జరుగుతుంది.

## గౌII సతీమణి హజ్రత్ మిర్జా సుల్తాన్ అహ్మద్

హజ్రత్ మిర్జా సుల్తాన్ అహ్మద్ గారి సతీమణి హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా గారికి తన ఒక స్వప్నము ఇట్లు వ్రాసి పంపినారు.

"నా అత్తమ్మ (హజ్రత్ అమీరుల్ ముమినీన్ గారి పెద్దమ్మ) ను నేను గురువారం రాత్రి స్వప్నములో చూసితిని. ఎక్కడున్నారో నాకు స్పష్టంగా గుర్తు లేదు. కాని మా, మీ గృహముల మధ్యలోనే వున్నారు. వారు నిలుచని ఉండగా ఇద్దరు నాదము ఊదుచున్నారు. ఈ నాదము ఊదువారు ఎందకొచ్చారని నేను అత్తమ్మను ప్రశ్నిస్తున్నాను. మన గృహములలో లేదా చుట్టు ప్రక్కల ఏదైనా సర్పము ఉంటే పట్టుకోవడానికి హజ్రత్ (అనగా మీరు) పిలిపించినారని అన్నారు. నేను చూస్తుండగానే బాతులాంటి పడగ విప్పి ఒక పెద్ద సర్పము బయటకొచ్చెను. అత్తమ్మ దాని పడగను పట్టుకొని బయటకు లాగి, నేల పై కొట్టెను. నేల పై కొట్టగానే 3,4 కోణాలు గల నాలుక బయటికి తీసి కరవటానికి ప్రయత్నించెను. నేను అది కరవకుండా అత్తమ్మను అప్రమత్తంచేసినాను. వారు సమాధానంగా 'ఇది మీ కుటుంబమును నష్టపర్చకూడదని దాని విషపు తిత్తిని తీసివేసినాను. నేను చనిపోయినదాన్ని ఇది ఏ విధంగా నాకు హాని కలిగించగలద'ని అత్తమ్మ అన్నారు."

(ప్రార్థన ఆశిస్తూ రషీద్ అహ్మద్ తల్లి)

దీనిని విశ్లేషిస్తూ హుజూర్ ఇట్లు తెలిపిరి.

"పెద్దమ్మ పేరు హుర్మత్. అనగా సంరక్షణ, గౌరవము. కావున అల్లాహ్ తాలా ద్వారా అనుగ్రహించబడు సంరక్షణ, గౌరవముతో శత్రువుని విషం నిర్వీర్యం చేయబడును."



(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 13 మార్చి 1935)

## గౌII ముహమ్మద్ షఫీ అలహబాద్ (గూజ్రాన్‌వాలా నివాసి)

గౌII ముహమ్మద్ షఫీ అలహబాద్ (గూజ్రాన్‌వాలా నివాసి) గారు తన 2 స్వప్నములను హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా గారికి వ్రాసి పంపినారు.

1) "నేను,అహ్మదియ్య జమాఅత్ ప్రాంతీయ అధ్యక్షులు గూజ్రాన్‌వాలా గౌII మీర్ ముహమ్మద్ బఖ్ష్ గారు ఇంకొందరు అహ్మదీయులతో కలిసి కూర్చున్నాము. అహ్మదియ్య జమాఅత్ గూజ్రాన్‌వాలా మాజీ అధ్యక్షులు గౌరవనీయులైన హకీమ్ ముహమ్మద్దీన్ గారు కూడ మాతో ఉన్నారు. ఉత్సాహంతో నేను వారి హస్త, పాదములను నొక్కడం మొదలుపెట్టాను. అందువలన వారు ప్రత్యేకంగా నన్నుద్దేశించి ఇట్లు ఉపదేశించిరి. 'అల్లాహ్ తాలా మనతో సంతృప్తిగా నున్నాడు. హజ్రత్ మర్యమ్ సిద్దీఖ మనతో సంతోషంగా వున్నారు. హజ్రత్ మసీహ్ (అ) మన పై చాలా ఆనందంగా వున్నారు. తర్వాత ఒక జాతి పేరు ప్రస్తావించి వారిని మీరు ఏమనుకుంటున్నారు. వారు నామరూపాలు లేకుండా పోవుదురు. ప్రతి చోట మనమే వుందుము."

2) "ఒక రైలు బండి గుండ్రగా నిలిచివున్నట్లు చూసినాను. అందులో అహ్మదీయులు మాత్రమే కూర్చున్నారు. అందులో కొందరు ఆంగ్లేయులు కూడ ఉన్నారు. ఖాకీ దుస్తులు ధరించిన ఒక వైస్రాయె స్థాయి ఆంగ్లేయుడు కూడ వున్నాడు. ఆ సమయమున హుజూర్ తెలుపు రంగు సాధారణ దుస్తులు ధరించివున్నారు. హుజూర్ చుట్టు అందమైన తెల్లని పాత్రలు అమర్చివున్నాయి. ఒక పాత్రను పట్టుకొని, ఒక చిన్న కట్టెతో ఆ పాత్రను

కొడుతూ నేను దీనిని ఫలానా ఫలానా పనుల కై ఉపయోగించానని ఉపదేశించుచున్నారు. హుజూర్ స్వరము చాలా దృఢంగా యున్నది. ఇటువంటి ప్రభావితమైన స్వరము నేను గతంలో వినలేదు. అత్యంత ప్రభావిత, విజయసూచికమైన స్వరము. ఆ ఆంగ్ల ఉన్నతాధికారితో ఈ మాటలు అంటున్నారు. ఈ ఉపన్యాసము మధ్యలోనే ఒక అహ్మదీయుడు గ్రామోఫోన్ వాయించటం ప్రారంభించెను. రికార్డు ప్రారంభం కాగానే ఇది నా కార్యములతోనే నిండివున్నదని ఆ ఆంగ్లేయునికి హుజూర్ తెలిపిరి. ఆ అధికారి నోట మాటరాలేదు. కాని అవును అని తల ఊపసాగెను. చాలా కఠినమైన పర్వతములను అధిరోహించి హుజూర్ వచ్చినట్లు తెలుస్తుంది. హుజూర్ మెడకు కోట్, వాస్కట్ లేవు. కేవలం తెల్లని శిరోవస్త్రము, అంగి, పాజామా ధరించివున్నారు. ఇంతలోనే 'అహ్మదీయులు బండి దిగి హుజూర్ నమాజులు కలిపి చదివించెదరు వజూ చేసుకోండ'ని అంటున్నారు. ఆ తర్వాత నేను నిద్రలేచాను. 3,4 రోజుల తర్వాత గౌ॥ డా॥ ముహమ్మద్ ఇబ్రాహీం హుష్యార్‌పూర్ గారు నాతో స్వప్నములో కలిసి ఈ సంఘటనలు తప్పక సంభవించునని తెలిపినారు."

మొదటి స్వప్నమును విశ్లేషిస్తు హుజూర్ ఇట్లు ఉపదేశించిరి.

"స్వప్నము చాలా శుభప్రదమైనది. అహ్మదియ్య సంఘము సత్యమార్గములో చాలా ఉన్నత శిఖరానికి చేర్చునని మర్‌హూమ్ హకీం గారి సత్ఫలితమును తెలిపి సూచించనైనది."

(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 6 జనవరి 1935)

## ఖాదియాన్ నివాసి అగు ఒక ఆకర్షణీయ సన్యాసి

గౌ॥ ఫజల్ హక్ ఖాన్ గారు ఇట్లు తెలిపిరి.

"జుమా ప్రార్థన నిమిత్తం 22 ఫిబ్రవరి 1935 తేదీన మా



గ్రామము ఫైజుల్లాచక్ నుండి ఖాదియాన్ వచ్చుచుండగా మార్గమధ్యలో టక్కర్ సింధు తక్యా గ్రామ కాలువ వద్ద ఒక సన్యాసి పాదచారి విశ్రాంతి కొరకు ఆగెను. నేను దగ్గరికి వెళ్ళి పేరు అడగగా చెప్పుటకు నిరాకరించెను. సంభాషణ మధ్యలో ధర్మకాంతి ఖాదియాన్ నుండి వెలువడినది, ప్రపంచమంతా ఆ కాంతి వ్యాపించునని తెలిపెను. ఇప్రారి సంకటము ముగియునని అల్లాహ్ నాకు తెలిపెను. అహ్మదియ్య సంఘంలో పుట్టగొడుల్లాగ ప్రజలు చేరుదురు. నేను కొన్ని రోజుల నుండి రాత్రి 2,3 గంటల సమయమున ఖాదియాన్ గోపురం పై ఒక నక్షత్రము కాంతి వెదజల్లుతున్నట్లు చూస్తున్నాను. అది సంపూర్ణ చంద్రుని ఆకారం దాల్చినది. దాని కాంతివంతమైన కిరణాలు ప్రపంచ నలుమూలల వ్యాపించుచున్నవి. నేటి జుమా ఖాదియాన్ మస్జిద్ అక్సాలో చదువమని నన్నాదేశించెను. నేను అహ్మదీయుడనని, అందుకే ఖాదియాన్ వెలుతున్నాని తెలుపగా చాలా సంతోషించెను."

(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 24 మార్చి 1935)

## అల్లాహ్ తాలా ప్రారంభించిన కార్యము

హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా పవిత్ర హృదయంలో ఈ ఆలోచన కల్పించి అల్లాహ్ తాలా నేరుగా ప్రారంభించిన శుభప్రద, అదృష్టవంతమైన కార్యము తహ్రీకె జదీద్. ప్రపంచ ఆధ్యాత్మిక, ఇస్లాం విజయ సోపానములన్ని వివరాలు, కష్టములన్నియు హుజూర్ దూరదృష్టికి చూపించనైనవి. భవిష్యత్తులో సంభవించే ఇస్లాం ఆధ్యాత్మిక యుద్ధపు దృశ్యము తమరికి చూపనైనది. ఈ శుభప్రద కార్యముకు అనుకూలంగా ఆకాశపు అనేక శుభవార్తలు, నిదర్శనములు అందినందున హుజూర్ తన విప్లవాత్మక, విశ్వాసపూరిత వరుస ప్రసంగాలలో దీనిని దైవ కార్యమని

పేర్కొన్నారు.

1) "శాసనము విధించిన నియమాలు, అహ్మదియ్య సంస్థ సూచించిన సూచనలకు అనుగుణంగానే నా కార్యములు, కోరికల నాలుగు హద్దులు, కోణాలున్నవి. నా కార్యపు ఒక్క అంశం కూడ శాసనము, అహ్మదియ్య సంస్థ హద్దులను దాటలేదు."

(ఖుత్బా జుమా 16 నవంబర్ 1934)

2) "ఈ కార్యము అల్లాహ్ తాలాదే కావున దీని అంతమును అతనికే వదులుచున్నాను. నేను ఒక సామాన్య సేవకుడను మాత్రమే. అతని ఆజ్ఞ తోనే నానోట ఈ అక్షరములు వెలువడినవి."

(జుమా ప్రసంగం 15 నవంబర్ 1935)

3) "తహ్రీకె జదీద్ నాదేనని ఊహించకుము. దీని ఒక్కొక్క అక్షరమును నేను పవిత్ర ఖురాన్ నుండి నిరూపించెదను. హ|జత్ ముహమ్మద్ స.అ.స ఆదేశాల నుండి ఒక్కొక్క ఆజ్ఞను చూపెదను. కాని గ్రహించు మెదడు, విశ్వసించు హృదయము కావలెను. నేనాదేశించినది నా తరపునని భావించకుము, మీ ప్రాణాలు ఎవడి పిడికిలిలో వున్నవో ఆ అల్లాహ్ ఆజ్ఞ ఇది. నేను చనిపోయినను వేరే వ్యక్తితో ఇదే చెప్పించును. అతను పరమపదించినను మరొకనితో ఇదే పలికించును. మీరు అనుసరించేంత వరకు వదలడు." (జుమా ప్రసంగం 13 డిశంబర్ 1935)

4) "నా కార్యము నూతనమైనది కాదు. ఇది చాలా ప్రాచీనమైనది. అనారోగ్యానికి గురైన మెదడులకు 'ఆధునిక' అనే పదంతోనే ప్రభావితమైన సందేశము వెలుతుందనే ఉద్దేశంతోనే 'ఆధునిక' పదము జోడించనైనది. వస్తువు ఒకటే కాని రంగు మారుతుంది. ఆదమ్ (అ) స్థాపించినదే నూహ్ (అ) స్థాపించెను. అదే ఇబ్రాహీం (అ) స్థాపించెను. అదే మూసా (అ)



స్థాపించెను. దానినే ఈసా (అ) కొనసాగించెను. హ|జత్ ముహమ్మద్ స.అ.స దానినే స్థాపించెను. అందరి విజయ రహస్యమొక్కటే. అదేమనగా షైతాన్ అల్లాహ్ తాలా పాలనపై దాడి చేసినప్పుడు విశ్వాసి నిలిచి తన ప్రాణము సమర్పించుటయే. అల్లాహ్ తాలా మార్గములో ప్రాణము సమర్పించుటకు సిద్దము కానంతవరకు, దైవ కోట సంరక్షణకై త్యాగము చేయుటకు సిద్దము కానంత వరకు అల్లాహ్ సహాయము లభించదు. దాని పేరు ఏమైనా పెట్టుకొనవచ్చును. తహ్రీకె జదీద్, తహ్రీకె ఖదీమ్, దీనె హనీఫ్, దీనె మూసా, దీనె ఈసా, అని ఏ విధంగానైనా నామకరణం చేయవచ్చును. ఉపాయం,కిటుకు ఒక్కటే. ఈ కిటుకును అనుసరించినంత వరకు అల్లాహ్ తాలా సహాయము అందుతూనే ఉండును. ఈ కిటుకును వదిలినప్పుడు అల్లాహ్ తాలా తన సహాయ హస్తమును వెనక్కి లాక్కొనును. కావున మానవుడు ప్రతి త్యాగము కు సిద్దముండవలెను. ఏ త్యాగముకు వెనుకాడకూడదు. ఏ త్యాగ ద్వారం నుండి అల్లాహ్ ఆహ్వానించునో అతనికే తెలుసు. స్వర్గములో ప్రతి ద్వారం నుండి దైవదూతలు వచ్చును. స్వర్గవాసులకు శుభాభినందనలు తెలుపును. ప్రతి ద్వారము నుండి ఆపద వచ్చెను దానిని మీరు స్వీకరించిరి. అందుకు బదులుగా ఇప్పుడు ప్రతి ద్వారం నుండి శుభములు అందును. مِنْ كُلِّ بَابٍ سَلَامٍ అనగా ప్రపంచములో విశ్వాసి ప్రతి ద్వారం నుండి త్యాగము సమర్పించెను. ప్రతి కష్టమును అల్లాహ్ కొరకు భరించెను. అందుకే ప్రతి ద్వారం నుండి శుభము అందును. నేనిచ్చినది ఆధునిక సందేశం కాదు. హ|జత్ ఆదమ్ (అ), హ|జత్ నూహ్ (అ), హ|జత్ మూసా (అ), హ|జత్ ఈసా (అ), హ|జత్ ముహమ్మద్ స.అ.స అందరూ ఈ సందేశముతోనే అవతరించిరి. హ|జత్ ముహమ్మద్ స.అ.స సందేశము

ప్రళయ దినము వరకు మార్పుకు గురికానిది శాశ్వతమైనది."
(ప్రసంగము 28 జూన్ 1936)

5) "ఈ కార్యమును సిద్దము చేయుటకు నేను ఎటవంటి ముందస్తు ప్రణాళిక చేసుకోలేదు. గంటల తరబడి ఆలోచించలేదు. దీని గురించి ప్రసంగించవలసినదిగా అల్లాహ్ తాలా నా మనస్సులో ప్రేరణ కలిగెంచెను. ఈ ప్రసంగాలలో నేనేమి ఉపదేశించలేదు. అల్లాహ్ తాలా నాతో పలుకించెను. ఎందుకనగా నేను ఏమి మాట్లాడాలో ఒక్క క్షణం కూడ ఆలోచించలేదు. ఆల్లాహ్ తాలా స్వయాన నా నోటి ద్వారా ఈ కార్యమును బహిర్గతపర్చెను. నేను కాదు నా నాలుకతో అల్లాహ్ పలుకుతున్నట్లు నేను భావించితిని." (జుమా ప్రసంగము 21 అక్టోబర్ 1936)

6) "మొదట్లోని జుమా ప్రసంగాలలో నేను చెబుతున్న విషయము నాకే తెలియదు అందుకే ఇది దైవాలోచన. నేను ఈ కార్యమును ప్రారంభించినప్పుడు వెంటనే దీన్ని ముగిస్తానని భావించితిని. ఈ కార్యములో సంపూర్ణ విషయములన్నట్లు నేనే ఊహించలేదు. తర్వాత ఈ కార్యము గూర్చి నేను ఆలోచించితిని అప్పుడు ఇందులో అన్ని విషయాలు ఇమిడి వున్నవని అర్థమైనది. కావున జమాఅతు తన అభివృద్ధి, గౌరవముకు ఈ కార్యము గూర్చి ఆలోచించుట, గ్రహించుట అనివార్యం. చాలా సంక్షిప్త అక్షరాలలో అల్లాహ్ తాలా సువార్త వాణి అందించును. కాని అందులో అతి సూక్ష్మమైన అంశములుండును. అటులనే దివ్యజ్ఞానము కూడ రహస్యముగా నుండును. వాస్తవంగా సువార్తవాణి కంటే ఎక్కువ రహస్యమైనది దివ్యజ్ఞానము. దివ్యజ్ఞానము ద్వారా తెలుపబడిన ఈ కార్యము కూడ ముందు రహస్యముగనే వుండెను. గమనించిన తర్వాత ఇది అనేక విశాల దృక్పథంతో కూడినదని స్పష్టమైనది. ఇందులో



విజయముకు అవసరమున్న విషయములన్నింటిని పొందుపరిచినట్లు నేను భావించుచున్నాను." (జుమా ప్రసంగము 21 అక్టోబర్ 1936)

7) "మానవుని హృదయము అల్లాహ్ అధీనములో వుండును. పవిత్ర ఆత్మ అతని పూర్తి కోరికలను, కార్యములను ఆవహించును. నా జీవితములో కూడ అటువంటిదే జరిగినదని నేను భావిస్తున్నాను. పవిత్ర ఆత్మ నన్ను ఆవహించెను. నా మెదడును తన అధీనములో తీసుకొనినట్లు నేనూహించితిని. ప్రపంచములో మార్పు తెచ్చే ఒక క్రొత్త కార్యము నాకు తెలిపెను. తహ్రీకె జదీద్ కంటే ముందు, తర్వాతి జీవితములో నేను చాలా మార్పు అనుభవిస్తున్నాను. పవిత్ర ఖురాన్ రహస్యములు నాపై గతంలోను, ఇప్పుడు కూడ తెరువబడుచున్నవి. కాని మన జమాఅతు ఈ విధంగా అభివృద్ధి చెందునను విధానము, నాకు పూర్తిగా తెలిసిన ఒక నిర్ణీత ప్రణాళిక గతంలో లేకుండెను. ఇంతకు ముందు ఈ విషయములను నేను విశ్వసించేవాడిని. కాని ఇప్పుడు చూస్తున్నాను. జమాఅతుకు ఏవిధంగా నష్టము వాటిల్లునో, ఏ ఏ దాడులు జరుగునో, మనమే విధంగా ప్రతిఘటించి, సమాధానమిత్తుమో నేను చూస్తున్నాను. ఒక్కొక్క అంశపు దృశ్యం నా సూక్ష్మబుద్ధిలో గలదు."
(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 7 ఏప్రిల్ 1939)

8) జ్ఞాపకముంచుకొనుము ! ఇది అల్లాహ్ కార్యము. అందుకే అతడు దీనిని నిశ్చయముగా ప్రగతిపథంలో నడుపును. ఈ మార్గంలో సంభవించు అడ్డంకులను కూడ అతడు తొలగించును. భూమండలం పై ఇది సాధ్యము కాకపోతే ఆకాశము నుండి అల్లాహ్ తాలా దీనికి శుభం కలిగించును. ఇందులో ఉత్సాహంగా పాల్గొను వారు అదృష్టవంతులు. ఎందుకనగా ఇస్లాం చరిత్రలో వారి పేర్లు సగౌరవముతో సదా వుండును. అల్లాహ్

తాలా ఆస్థానములో వీరు ప్రత్యేక స్థానము పొందుదురు. వారు కష్టములు భరించి అల్లాహ్ తాలా ధర్మ దృఢత్వం కొరకు కృషి చేసినారు. అల్లాహ్ వారి సంతాన పోషకుడగును. ఆకాశపు జ్యోతి వారి హృదయముల నుండి వెలువడి ప్రపంచాన్ని కాంతిమయం చేయును."

(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 30 నవంబర్ 1939)

9) "ఈ కార్యము గురించి ఎటువంటి ముందస్తు ఆలోచన నాకు లేకుండెను. అకస్మాత్తుగా అల్లాహ్ తాలా ద్వారా నాకీ ఆలోచన కలిగెను. ఈ తహ్‌రీకె జదీద్ ఆలోచన నాకే మాత్రం లేకుండెననుటలో నేను తప్పుగా మాట్లాడడం లేదు. నా మెదడు పూర్తి ఖాళీగా వుండెను. అల్లాహ్ తాలా ఈ కార్యమును నా హృదయములో వేసెను. నేను జమాఅతుకు తెలియజేసితిని. కావున ఇది నా కార్యము కాదు. అల్లాహ్ తాలా పంపెను."

(జుమా ప్రసంగం 21 నవంబర్ 1942)

10) "తహ్‌రీకె జదీద్ గురించి నేను వెలువడించిన విషయములన్నియు అల్లాహ్ తాలా నాకు నేరుగా తెలిపినవే. ఒక అద్భుత దైవ లక్ష్యముకై, మానవత్వ బంధాలను దృఢ పరచు ఉద్దేశముతో తహ్‌రీకె జదీద్ అల్లాహ్ తాలా ఆజ్ఞతో నా ద్వారా ప్రారంభమైనది." (నిజామె నౌ పుట 3)

11) "దీని గురించి సంకల్పించినప్పుడు ఏమేమి వ్రాయాలో నాకే తెలియదు. కాని వివరాలు వ్రాయుచుండగా అహ్మదియ్య జమాఅతు సుస్థిరతకు కావలసిన విధానాలు నాకు (అల్లాహ్) తెలుపసాగెను."

(ప్రసంగము 27 డిశంబరు 1943)

## తహ్‌రీకె జదీద్ విశిష్టతలు

అహ్మదియ్య సంఘు ఖలీఫాలు ప్రారంభించిన అన్ని అదనపు కార్యములలో ఆకాశపు అనేక శుభవార్తలకు దర్పణమైన కార్యము **"తహ్‌రీకె జదీద్"** చాలా విశిష్టతలు కలిగినది. దీనిని ఎట్టి పరిస్థితుల్లో విస్మరించరాదు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ (అ), అహ్మదియ్య సంస్థ ఖలీఫాలు, ఇతర మహనీయుల దూరదృష్టితో కూడిన "ఆణి ముత్యాల్లాంటి" పలు ఆదేశాలను ఇచట పొందుపరచనైనది.



## జీవిత ముఖ్య అవసరం

"ప్రజల ముందు తహ్‌రీకె జదీద్ ను ప్రవేశ పెట్టిన సమయము అత్యుత్తమ అనుకూలమైనది. తహ్‌రీకె జదీద్ ను సరియైన సమయంలో ప్రవేశపెట్టుట నా జీవితంలో అల్లాహ్ తాలా నాకు ప్రసాదించిన అతి ముఖ్యమైన విజయాలలో ప్రతిష్టాత్మకమైనది. ఈ కార్యమును నేను ప్రవేశ పెట్టిన ఘడియ నా జీవితంలో చాలా ప్రధానమైన ఘడియ, అది ఎంతో విలువైన సమయమని భావిస్తున్నాను. ఇటువంటి మహోన్నత కార్యము ను పరిచయం చేసే అనుగ్రహము నాకు లభించినది."

(హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ప్రసంగం 26 డిశంబరు 1935)

## తహ్‌రీకె జదీద్ నియమముల ప్రాధాన్యత

"ఇందులోని ప్రతి ఒక్క అంశము చాలా పరిశీలన తర్వాతనే సూచింపబడెను. సంస్థ ప్రగతికి ప్రయోజనకరం కానిది ఒక్కటి కూడ లేదు. ఇందులోని ప్రతి బీజము క్రమంగా అభివృద్ధి చెందును. అది అతి విశాల వృక్షముగా ఎదుగును. శత్రువులను చిత్తు చేయును. ఇందులోని ఏ ఒక్క దానిని కూడ విస్మరించరాదు. ఏ ఒక్కటి మిగిలి పోయినను మన భవనము పూర్తి కాదు." (హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఆదేశం, అల్‌ఫజల్ దినపత్రిక 9 డిశంబరు 1934)

## నిరంతరం శ్రమించుటయే తహ్రీకె జదీద్

"ఇస్లాం, అహ్మదియ్య సంస్థకై ప్రతి అహ్మదీయుడు చేయవలసిన కృషియే తహ్రీకె జదీద్. ఇస్లాం, అహ్మదియ్య సంస్థ జీవముకై ప్రతి అహ్మదీయుడు శ్రమించుటయే తహ్రీకె జదీద్. ఇస్లాం సంప్రదాయాలను, శాసనమును ప్రపంచములో స్థాపించుటకు ప్రతి అహ్మదీయునిపై మోపబడిన బాధ్యత పేరే తహ్రీకె జదీద్. తహ్రీకె జదీద్ లక్ష్య సాధన బాధ్యత మోయని ప్రతి అహ్మదీయుడు తన వినాశమునకు నిదర్శనం. లేదా తన జీవితము కొరకు కొంచమైనా సాధించుటకు విముఖుడు."
(జుమా ప్రసంగం హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా 28 నవంబర్ 1947)

## రెండు గొప్ప ప్రయత్నముల సమూహము

"ప్రచారం, విద్యా-శిక్షణ ఇవి రెండు చాలా ప్రతిష్టాత్మకమైనవి. తహ్రీకె జదీద్‌లో ఈ రెండు కార్యములపైనే దృష్టి సారించనైనది."
(జుమా ప్రసంగం హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా 18 నవంబర్ 1938)

## తహ్రీకె జదీద్ అందించిన ఒక అద్భుత ఫలము MTA

"వాగ్దత్త సుకుమారుని ద్వారా ఇస్లాం ధర్మము, తన మహ్దీ ప్రవచనములను ప్రపంచ నలుమూలలు వ్యాపింపజేయుటకు అల్లాహ్ తాలా తహ్రీకె జదీద్ రూపంలో ప్రారంభించిన గొప్ప ప్రణాళిక ప్రతిఫలం గానే నేడు MTA మనకు ప్రసాదించబడినది. అల్లాహ్ తాలా ఈ అనుగ్రహమును ప్రసాదించి ఖలీఫా ఉపదేశమును విశ్వవ్యాప్తంగా అందుబాటులో తెచ్చెను." (హజ్రత్ మసీహ్ 5వ ఖలీపా గారి సందేశము, సావనీర్ తహ్రీకె జదీద్ రబ్వా)



## నక్షత్రముల వలె అంతులేని కాలములు

"తహ్రీకె జదీద్ అంతులేని కాలము వరకు కొనసాగునని మా విశ్వాసం. ఆకాశపు కాలములను గణించలేని విధంగా తహ్రీకె జదీద్ కాలములను కూడ గణించడం అసాధ్యం. నీ సంతానము గణించబడదని హజ్రత్ ఇబ్రాహీం (అ) కు అల్లాహ్ తాలా తెలిపెను. హజ్రత్ ఇబ్రాహీం (అ) సంతానము ఎంతగానో ధార్మిక సేవలు చేయగలిగింది. తహ్రీకె జదీద్ స్థితి అటులనే ఉండును. తహ్రీకె జదీద్ ప్రజలది కాదు. ధర్మము కొరకు త్యాగాలు సమర్పించు విషయముల సమూహము. కావున దీని కాలములను కూడ గణించబడనిచో ఇస్లాం, అహ్మదియ్య సంస్థకు గొప్ప పునాది అగును." (హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఆదేశం, అల్‌ఫజల్ దినపత్రిక 1 మార్చి 1946)

"ఇటువంటి కార్యము శతాబ్దాలలో ఒక్కటే సంభవించును. హజ్రత్ నూహ్ నుండి హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) వరకు ప్రవక్తలందరు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కాలము గురించి శుభవార్త తెలిపినందున ఇది గొప్ప చరిత్రాత్మకమైనది. తమరి కార్యమును బలపరచు, అహ్మదియ్య సంస్థ పునాదులను గట్టి పరచుచున్న వ్యక్తి తనకు తాను ఒక ప్రతిష్టాత్మకమైన కాలములో చేర్చుకొనును. ప్రళయ దినమున అనేక సంస్థలు కనిపించినను మన జమాఅతు అధిక గౌవరము పొందును. కావున ఈ కార్యములో పాల్గొని ఇస్లాం, అహ్మదియ్య సంస్థ వేర్లకు బలాన్ని సమకూర్చుట ప్రతి ఒక్కరి కర్తవ్యం."
(హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఆదేశం,తహ్రీకె జదీద్ 5 వేల సభ్యులు)

## ఇది అంతర్జాతీయ కార్యము

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సువార్తవాణీలు **"నీ ప్రచారమును**

**నేను ప్రపంచ నలుమూలల వ్యాపింపచేయుదును.**" (తజ్కిరహ్: పుట 260) "**అతడు ప్రపంచ నలుమూలలు ఖ్యాతి చెందును.**"(ఇష్తిహార్ తక్మీలె తబ్లీఘ్) ప్రకారము తహ్‌రీకె జదీద్ అంతర్జాతీయ స్థాయికెదిగినది. ప్రపంచములోని ప్రతి జాతి, ప్రతి దేశము వరకు సత్య సందేశము అందించుట తహ్‌రీకె జదీద్ ప్రధాన సూత్రము. తహ్‌రీకె జదీద్ కు కలిగిన ఇదే ప్రాథమిక ప్రత్యేకతను వివరిస్తూ ఇట్లు తెలిపిరి. "అల్లాహ్ సహకరించినచో ఇస్లాం సంరక్షణలో భాగంగా ప్రపంచవ్యాప్త పోటీలో నిలబడ గల శక్తివంతులను సిద్దము చేయుటయే తహ్‌రీకె జదీద్ ముఖ్యోద్దేశము. ఆయా దేశాలలో ఇస్లాం జెండా ఎగురవేయడంతో మన పని మొదలైందని భావించ వచ్చును."

(జుమా ప్రసంగం 1 డిశంబరు 1939)

మరో చోట ఇట్లు వివరించిరి.

"తహ్‌రీకె జదీద్ ఒక ముఖ్య ఉద్దేశ్యమేమనగా అతి కొద్ది వ్యవధిలోనే సుదూర ప్రాంతాలకు చేరుకొని అహ్మదియ్య సంస్థ కేంద్రాలను ఏర్పాటు చేయుట." (అహ్మదియ్య సంస్థ చరిత్ర సంపుటి 8 పుట 73) ఇంకను ఇట్లు ఉపదేశించిరి.

"ఇస్లాం ప్రచారం ప్రపంచమంతటా వ్యాపించి గతంలో ఇస్లాం విజయ ఢంకా మోగించినట్లు వీలయితే అంతకు మించి ఇస్లాం సర్వ మతాలపై విజయము సాధించుటలోనే మాకు ఆసక్తి గలదు. ఇందు కొరకే తహ్‌రీకె జదీద్‌ను ప్రారంభించనైనది. ప్రతి అహ్మదీయుడు ఇందులో విధిగా పాల్గొనవలెను. ఇందులో పాల్గొనని అహ్మదీయుడు ఇస్లాం, అహ్మదియ్య ఉద్యమంలో శక్తిహీనుడని భావించెదము. ఇస్లాం సేవలో ధన త్యాగము చేయు ఉత్సాహం లేని వ్యక్తి ముస్లిమవడం, అహ్మదీ కావడం



వ్యర్థమే." (వారపత్రిక బదర్ ఖాదియాన్ 4 జనవరి 1954)

## అహ్మదియ్య సంస్థకు లభించిన అంతర్జాతీయ గౌరవము

తహ్‌రీకె జదీద్ ద్వారా లోకమంతటా సత్య సందేశమును అందించినందుకు ఇతర ముస్లిం వర్గముల కంటే అహ్మదియ్య సంస్థకు లభించిన గౌరవమును ప్రస్తావిస్తూ మన నాయకులు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) 1953 జుమా ప్రసంగంలో ఇట్లు పేర్కొనిరి.

"నేటి వరకు ఎవరి సొంతంకాని గర్వము మీకు లభించినది. మీ బద్ధ శత్రువులు కూడ దీనిని వ్యతిరేకించలేదు. మీ, ఈ గర్వమును నిలుపుకొనడమే కాదు తహ్‌రీకె జదీద్‌లో పాల్గొంటూ దీనిని హెచ్చించుటకు కృషి చేయుము." (అల్‌ముస్లిహ్ కరాచి 13 జనవరి 1954)

తహ్‌రీకె జదీద్‌కు లభించిన ఈ విశిష్ట గౌరవమును వివరించుతూ హజ్రత్ మసీహ్ ఐదవ ఖలీఫా గారు ఇట్లు ఉపదేశించిరి.

"కలిమా ఉన్నతి కొరకు లోకంలో రాత్రింబవళ్ళు ఈ రకంగా వందలాది కార్యక్రమాలు జరుగుచున్నవి. వీటి వలన అహ్మదియ్య సంస్థ పట్ల సూర్యాస్తమయం జరగదు."

(సందేశం, సావనీర్ తహ్‌రీకె జదీద్ రబ్వా)

## ఇస్లాం అంతర్జాతీయ విజయానికి సోపానము

"జ్ఞప్తియందుంచుకొనుము! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఆ భవిష్యవాణి ప్రకారము ఆదిలోనే ఇస్లాం విజయ పునాది, అహ్మదియ్య జయమునకు మూలము, హజ్రత్ ముహమ్మద్ స.అ.స నామమును మరల జీవింపచేయు కేంద్రము తహ్‌రీకె జదీద్ ద్వారా నిర్ణయించబడినది."

(ఆదేశం హజ్రత్ ముస్లిహ్ మౌవూద్(ర),19 సంIIల ప్రస్తానం పుట 12)

## అల్లాహ్ తాలా రాజ్య స్థాపనకు మూలం

"ఆస్థానము కంపించునట్లు, దేవదూతలు వణుకునట్లు మరొకసారి తమ రక్తముతో ఈ శంఖమును పూరించుము. ఆవేదనతో కూడిన మీ స్వరము, తక్బీర్, ఏకత్వ సాక్ష్యపు నినాదాల వలన అల్లాహ్ తాలా ఆకాశము నుండి భూమిపై దిగిరావలెను. తద్వారా అల్లాహ్ రాజ్యము ప్రపంచంలో స్థాపించబడును. ఇందుకే నేను తహ్రీకె జదీద్‌ను ప్రారంభించితిని. ఇందు కొరకే నేను త్యాగము చేయవలెనని కోరుచున్నాను."

(సైరె రూహాని సంపుటి 3 పుట 619)

## నాస్తికమును ఓడించు మార్గము

"నేడు ప్రతి గృహము, దేశము నుండి అల్లాహ్ తాలాను దాదాపు గెంటివేయనైనది. ఓ సత్యమైన అహ్మదీయులారా! అల్లాహ్‌ను అతని గృహముకు చేర్చుటకు మిమ్ములను ఎన్నుకోనైనది. మీరు తహ్రీకె జదీద్‌లో పోరాటపటిమతో పాల్గొని అల్లాహ్‌ను అతని ఆస్థానముకు చేర్చుటకు ప్రయత్నించరా ?" (ఆదేశం హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర), 19 సంIIల ప్రస్తానం పుట 51)

## అల్లాహ్ సామిప్యముకు మూల కారణం

"ఈ చందా ద్వారా ఇస్లాం ప్రచారముకు శాశ్వత పునాది పడును. తహ్రీకె జదీద్ మూలాలు, జ్యోతి ప్రజ్వలను గమనించినచో ఇందులో పాల్గొను వారికి అల్లాహ్ తాలా తన వద్ద విశేష స్థానము కల్పించునని స్పష్టమగుచున్నది." (ఆదేశం హజ్రత్ ముస్లిహ్ మౌవూద్(ర),



తహ్రీకె జదీద్ దైవ కార్యము సంపుటి 1 పుట 624)
మరోచోట ఇట్లు ఉపదేశించిరి.

"తహ్రీకె జదీద్ గొప్ప ప్రయత్నము. ఇందులో పాల్గొను వారికి అల్లాహ్ తాలా తన ఆస్థానములో చోటు కల్పించును. ఎందుకనగా వీరు అల్లాహ్ ధర్మమును జీవింపచేయు, అతని జెండాను ఆవిష్కరించటకు ఇందులో పాల్గొనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సత్యదర్శనమును పూర్తి చేయుచున్న ఆ 5 వేల సైన్యము ఇదే."

(ఆదేశము హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర),
ఉన్నీస్ సాల కితాబ్ పుట 21)

## వసియ్యత్‌ను విశాలపర్చు ప్రణాళిక

"తహ్రీకె జదీద్ అనగానేమి ? అల్లాహ్ తాలా ఆస్థానములో ఇదొక విన్నపం. ఏ విధానమును నీవు వసియ్యత్ (మరణాదేశము) ద్వారా ప్రపంచంలో స్థాపించదలచినచో దానికి ఇంకా సమయమున్నది. అందుకే వసియ్యత్‌ను తహ్రీకె జదీద్ రూపంలో స్వల్పంగా నీ ముందుంచెదము. ఇటుల వసియ్యత్ విధానము బలపడును. మూల ధనము పెరిగి ప్రచారం విశాలమగును. ప్రచారంతో వసియ్యత్ వ్యాపించును. తహ్రీకె జదీద్ వసియ్యత్ తర్వాత వచ్చినను అందుకు దారి సుగమం చేయును. మసీహ్‌కై ఏలియా ప్రవక్త లాంటిది. ఇది వాగ్దత్త మసీహ్ అవతరణ శుభసూచకంగా వెలువడెను. తహ్రీకె జదీద్‌లో పాల్గొను ప్రతి వ్యక్తి వసియ్యత్‌ను పెంపొందించును. వసియ్యత్‌ను పెంపొందించు వ్యక్తి నూతన విధాన నిర్మాణములో భాగస్వామి అగును."

(నిజామె నౌ పుట 130,139)

## బద్ర్ యుద్ధ అనుచరుల ప్రతిఫలము

"తహ్రీకె జదీద్ కార్యము శాశ్వత కార్యములలోనిది. బద్ర్ యుద్ధంలో పాల్గొన్న అనుచరులు (ర) అల్లాహ్ తాలా ప్రత్యేక అనుగ్రహము పొందిన విధముగనే ఇందులో పాల్గొను వారు కూడ అల్లాహ్ విశిష్ట కరుణ, దయకు అర్హులగుదరు." (జుమా ప్రసంగం హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా (ర), 18 నవంబర్ 1938)

మరో సందర్భమున ఇట్లు నుడివిరి.

"నేడు మనము అనుచరుల (ర) నామములను ఎంత గౌవరము, మర్యాదతో గుర్తు చేసుకుంటున్నామో అదే గౌరవముతో వీరి పేర్లను స్మరించుకొనెదము." (ఆదేశము హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర), అల్ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 13 డిశంబర్ 1946)

## ఇస్లాం చరిత్రలో సజీవ నామము

"ఈ కార్యములో శక్తి మేర పోటీతత్వంతో పాల్గొనువారు ఎంతో అదృష్టవంతులు ఎందుకనగా వారి నామములు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవును. అల్లాహ్ తాలా దివాణములో వీరు ప్రత్యేక మర్యాద పొందుదురు. వారు కష్టపడి ధర్మ సుస్థిరతకు కృషి చేసినారు. అల్లాహ్ వారి సంతానమునకు సంరక్షకుడగును." (ఆదేశం, హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర), ఉన్నీస్ సాలా కితాబ్ పుట 14)

## రాజ్యానుగ్రహ శుభవార్త

"తహ్రీకె జదీద్ ప్రకారము మీరు జీవించిన యెడల అల్లాహ్ తలచినప్పుడు నేడు, రేపు లేదా మరునాడు మీ జాతికి తప్పక రాజ్యము లభించును." (జుమా ప్రసంగం హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా (ర), 4 డిశంబర్ 1936)



## సదా కొనసాగు దానముతో సమాన ప్రతిఫలము

"తహ్రీకె జదీద్ సత్కార్య ప్రాముఖ్యత ఏమనగా క్రమం తప్పకుండా సచ్ఛీలతతో దైవమార్గములో త్యాగములు సమర్పించువారికి అల్లాహ్ తాలా వారి మరణం తర్వాత వెయ్యి సం॥లు గడిచినను ప్రతిఫలము నొసంగును. ఎందుకనగా తహ్రీకె జదీద్ చందాతో సదా కొనసాగు దానముకు సదృశ్యమైన ఇస్లాం ప్రచార కార్యక్రమాల నిర్వహణ జరుగుతుంది." (ఆదేశం, హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర), ఉన్నీస్ సాలా కితాబ్ పుట 15)

"ఇందులో పాల్గొనువారి ధనముతో నిర్వహించబడుచున్న ఇస్లాం ప్రచారము వలన వారు తాము మరణించిన వెలాది సం॥ల తర్వాత కూడ ప్రతిఫలము ఒసంగబడుదురు." (ఆదేశం, హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర), తహ్రీకె జదీద్ 5 వేల చందాదారులు పుట 31)

## ప్రథమ, ద్వితీయ కార్యాలయ చందాదారుల ప్రాముఖ్యత

"ఈ కార్యాలయము అంతిమ దినము వరకు కొనసాగవలెనని నా ఆశయం. ఇస్లాం కొరకు ఒక మారు ఆదర్శ సేవ చేసినవారిని ప్రళయ దినము వరకు విస్మరించరాదు. వారి సంతానము వారి తరపున ఎల్లప్పుడు చందా ఇవ్వవలెను. ఈ కార్యాలయపు ఒక్క వ్యక్తి పరమపదించినాడని ఏ ఒక్క రోజు మన నోట మాట రాకూడదు. దైవ దృష్టిలో వారు సజీవులే. త్యాగాల రూపంలో వారి జీవిత సంకేతములు ఇహలోకంలో కూడ కనిపించవలెను." *(ఖుత్బా జుమా హజ్రత్ మసీహ్ చతుర్థ ఖలీఫా (రహ్మ) 5 నవంబర్ 1982)*

మరో సమయమున ఇట్లు ఉపదేశించిరి.

"ప్రథమ, ద్వితీయ ఖాతాలు సదా తెరచివుండవలెను. వారి

సంతానము వారి తరపున చందా కట్టవలెను.”

(ఖుత్బాతె తాహెర్ సంపుటి 1 పుట 255)

హ్‌జ్రత్ మసీహ్ ఐదవ ఖలీఫా గారు ఇట్లు ఆదేశించిరి.

“తహ్‌రీకె జదీద్ ప్రథమ చందాదారుల నామములను అంతిమ దినము వరకు కొనసాగించవలెను. వారి సంతానము ఈ బాధ్యత స్వీకరించవలయును.”

*(ఖుత్బా జుమా హ్‌జ్రత్ మసీహ్ 5వ ఖలీఫా 5 నవంబర్ 2004)*

## స్వర్గంలో హ్‌జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సామిప్య పూచికత్తు

“హుజూర్ గారి తహ్‌రీకె జదీద్ లో పాల్గొని గొప్ప త్యాగములు సమర్పించిన వారు اَلْمَرْءُ مَعَ مَنْ اَحَبَّ ప్రకారము సామిప్యము పొందెదరు.” (రూయా హ్‌జ్రత్ గులాం రసూల్ రాజేకీ (రజి), హయాతె ఖుద్సీ సంపుటి 5 పుట 113 నుండి115)

## అహ్మదియ్య కేంద్రము ఖాదియాన్‌కు తిరోగమనము

“వారి (తహ్‌రీకె జదీద్) త్యాగము, సత్కర్మల ఫలితంగా అల్లాహ్ తాలా తన శక్తిని ప్రదర్శించును. నైరాశ్య పరిస్థితులను మార్చి జీవనాధార నూతన మార్గాలను తెరచి అహ్మదియ్య కేంద్రముకు తిరిగి వచ్చే అవకాశం అందించును.” (రూయా హ్‌జ్రత్ గులాం రసూల్ రాజేకీ (రజి), హయాతె ఖుద్సీ సంపుటి 5 పుట 113 నుండి115)

## ఇస్లాం నిర్మాణంలో పాల్గొను నిర్మాణకర్తలు

“సంతోషంగా త్యాగములు సమర్పించువారు, ఆనందంతో తమను తాము త్యజించువారు ఇస్లాం తుది భవన నిర్మాణములో పాల్గొను



వారగుదురు. వారే హ్‌జ్రత్ మసీహ్ మౌవూద్ (అ), హ్‌జ్రత్ ముహమ్మద్ స.అ.స వర్గములోని వారుగా ఊహించబడుదురు. వారు తమ బాధ్యతను నెరవేర్చినందులకు పరలోకములో సన్మానించబడుదురు.”

(ఆదేశం హ్‌జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర), తహరీకె జదీద్ 5 వేల చందాదారులు పుట 18)

## తహ్‌రీకె జదీద్‌కై అత్యున్నత స్థాయి త్యాగము

“ప్రాంతీయ జమాఅతులు తమ కర్తవ్యమును గుర్తెరిగి, నేను విధించిన స్థాయి ప్రకారం చందా అందించుటకు కృషి చేయగలవని ఆశిస్తున్నాను. జాతులు తగ్గింపు కోరినచో వాటి అడుగులు దిగువస్థాయికి పడిపోవును.” (ఖుత్బా జుమా హ్‌జ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా 30 నవంబర్ 1937)

తహ్‌రీకె జదీద్‌కై ధన త్యాగపు స్థాయిని వివరించుతూ ఇట్లు ఉపదేశించిరి.

“ఒకరు తమ నెలసరి ఆదాయంలోని అర్ధభాగము అనగా 100 రూ॥లు ఒక నెల ఆదాయం ఉన్నచో అందులోని 50 రూ॥లు చందా వ్రాయించినచో అతడు ఉత్తమ త్యాగము చేసినాడని భావించబడును. అదే వ్యక్తి ఒక నెల ఆదాయం 100 రూ॥లు మొత్తం చందా వ్రాయించినచో అతడు కష్టమును భరించి త్యాగము చేసినాడని భావించబడును.”

(ఖుత్బా జుమా హ్‌జ్రత్ ద్వితీయ ఖలీఫా (ర), 4 డిశంబర్ 1953)

ఇదియును ఉపదేశించిరి.

“తమ ఆదాయం ప్రకారం చందా వ్రాయించని వారు తమ ఆదాయాన్ని బట్టి చందా వ్రాయించగలరని నేను తెలుపుచున్నాను. తన స్థాయికి తగ్గట్టుగా చందా వ్రాయించని వారు ‘చందా ఇవ్వని వార’ నబడదురు. మానవుడు పూర్తి త్యాగము సమర్పించనప్పుడు దేవదూతలు

కూడ అతనికి సంపూర్ణ వేగం, శక్తిని అందించరు.”

(ఖుత్బా జుమా హజ్రత్ ద్వితీయ ఖలీఫా (ర), 4 డిశంబర్ 1953)

ఇంకను ఇట్లు వ్యాఖ్యానించిరి.

“ఇందులో ప్రేమ, స్వచ్ఛతతో పాల్గొనువారు శుభముగలవారు, వారి ధనములో కూడ శుభముండును. కాని ఉదాసీనత, ఎవరైనా బలవంతం చేయడంతో పాల్గొనిన వారి రూపాయలలో ఎన్నడు శుభముండదు. అటువంటి ధనము మీకు లభించినచో దానిని పారవేయుము, ఎందుకనగా అది మన కొరకు కాదు షైతాన్ కొరకు. అల్లాహ్‌కై లేదా అతనికి సమర్పించి మనకు గర్వకారణమగు ధనము మాత్రమే మనది.” (ఆదేశం హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర), అల్‌ఫజల్ దినపత్రిక 1 డిశంబర్ 1943)

ఇదియును పేర్కొనిరి.

“మున్ముందు మీరు త్యజించవలసిన త్యాగములు సముద్ర పరిణామం గలవి. తహ్రీకె జదీద్ అందులోని ఒక బిందువు మాత్రమే. బిందువుతో భయపడిన వ్యక్తి సముద్రమునెట్లు ఈదును.” (ఆదేశం హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర), అహ్మదియ్యా చరిత్ర సంపుటి 8 పుట 151)

ఇట్లును ప్రసంగించిరి.

“మీరు అహ్మదియ్యా సంస్థను సదుద్దేశముతో స్వీకరించినచో, ఓ పురుషులారా! ఓ స్త్రీలారా! తహ్రీకె జదీద్ లక్ష్యము, ఉద్దేశాలలో నాకు సహకరించుట మీ కర్తవ్యము. నేనిచ్చుచున్న ఈ పిలుపు నిస్వార్థమని, అల్లాహ్ తాలా, ఇస్లాం, హజ్రత్ ముహమ్మద్ స.అ.స కొరకని అల్లాహ్‌యే సాక్ష్యము. మీరు అడుగు ముందుకు వేసి తమ శ్రమ, ప్రాణము, ధనమును అల్లాహ్, అతని ప్రవక్త స.అ.స కై మసర్పించగలరు.”(ఆదేశం, హజ్రత్



ముస్లిహ్ మౌవూద్ (ర), తహ్రీకె జదీద్ 5 వేల చందాదారులు పుట 8)

**తహ్రీకె జదీద్ చందా ఆవశ్యకత**

“ఈ చందాను నేను ఆవశ్యం చేసితిని. జమాఅతులోని ప్రతి స్త్రీ, పురుషుడు ఇందులో విధిగా పాల్గొనవలెను.” (ఆదేశం హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర), అల్‌ఫజల్ దినపత్రిక రబ్వా 13 జూలై 1957)

**చందా ఆమ్ తర్వాత అన్నిటికంటే ముఖ్యమైన చందా**

“చందా ఆమ్ తర్వాత అన్నిటికంటే ముఖ్యమైనది తహ్రీకె జదీద్ చందా ఇది ఎన్నో శుభములు గలది. ఆది నుండే జమాఅతులో త్యాగముల రూపంలో చాలా ప్రభావితమైనది. అన్ని విధాలా పొదుపును పాటిస్తూ శక్తిని మించి లేదా కనీసం శక్తిమేర తమ స్థాయి ప్రకారం అల్లాహ్ మార్గములో ఖర్చుచేయవలెనని ఈ త్యాగ విజ్ఞానమును విశ్లేషిస్తూ హజ్రత్ ఫజ్లె ఉమర్ (ర) గట్టిగా ఆదేశించిరి.” (ఖుత్బా జుమా హజ్రత్ మసీహ్ చతుర్థ ఖలీఫా (రహ్మ) 5 వనంబర్ 1993)

**ఇష్టపూరిత చందాలకు తల్లి లాంటిది**

“ధన త్యాగములో తహ్రీకె జదీద్ ప్రముఖ స్థానము పొందినది. ఈ కాలములో ఇది ధన త్యాగములకు నాంది పలికెను. ఫలితంగా వివిధ రకముల చందాలు దీని ద్వారా ప్రారంభమైనవి, అగుచున్నవి, ఇంకనూ అగును. పెరిగిన చందాలన్ని దీని పిల్లలు. ఐరోపా, అమెరికా, ఆఫ్రీకా ఇతర జమాఅతులలో కనిపించుచున్న చందాలన్నియు తహ్రీకె జదీద్ సత్ఫలితాలే. నేను తెలిపిన విధంగా ఇవన్ని తహ్రీకె జదీద్ మూలంగానే ఏర్పడినవి. కావున వీటిని ముందుకు సాగించవలెను.” (ఆదేశం హజ్రత్ మసీహ్ చతుర్థ ఖలీఫా (రహ్మ) 20 అక్టోబర్ 1999)

## హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రార్థనల వారసులు

"ఓ అల్లాహ్ నీ ధర్మ సేవలో పాల్గొను వారిని అనుగ్రహించు. ఆపద, విపత్తుల నుండి రక్షించమని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రార్థించిరి. ఈ కార్యములో పాల్గొను వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రార్థనల నుండి సౌభాగ్యము కలుగును. నా ప్రార్థనల నుండి కూడ అతనికి భాగము లభించును."(ఆదేశం హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర), అల్ ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 15 నవంబర్ 1946)

## తుది పలుకులు

గౌరవ పాఠకులారా ! తహ్‌రీకె జదీద్ ప్రారంభమైన రోజున కూడ సత్యవంతులైన అహ్మదీయుల దృష్టిలో దీని ప్రాముఖ్యత తక్కువగా లేకుండెను. ఆకాశపు గ్రంధముల ప్రకారము ఇస్లాం ఆధ్యాత్మిక విజయము నిర్ణయించబడినది, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ద్వారా అందుకు పునాది వేయనైనదని వారికి తెలుసు. అందుకే ఒక వాగ్దత్త, ధైర్యశాలి ఖలీఫా హృదయంలో అల్లాహ్ తాలా ఈ అలోచన కలిగించిన ఈ కార్యపు సత్ఫలితాలు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురి చేసినవి. తహ్‌రీకె జదీద్ ప్రారంభమై దాదాపు ముప్పావు శతాబ్దము ముగుస్తున్న సందర్భమున అల్లాహ్ తాలా కరుణతో 198 దేశాలలో ఇది సుస్థిర స్థానము పొందినది. ఇహ్రారీ వ్యతిరేకత తీవ్ర తుఫానుగా ముంచుకొస్తున్న సమయమున ఒక చిన్న మొక్క రూపంలో ప్రారంభమైన ఈ శుభప్రద కార్యము అల్లాహ్ తాలా దయ వలన అంచలంచెలుగా ఎదిగి నేడు ఒక విశాల, దృఢమైన వృక్షముగా మారినది. దీని శాఖలు ప్రపంచ నలుమూలలో అతి వేగంగా



విస్తరించెను. సత్యాన్వేషులు ఈ వృక్షము నీడన చేరి దీని ఫలితాలను పొందుతున్నారు.

తహ్‌రీకె జదీద్ ద్వారా లభించిన ఈ సంచలన విజయములు ప్రశంసనీయమైనను ఇప్పటి వరకు జరిగినదంతయు కేవలం శుభ ప్రారంభం మాత్రమే. తహ్‌రీకె జదీద్ స్థాపకులు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) స్వయముగా ఇట్లు తెలిపిరి.

ہے ساعت سعد آئی اسلام کی جنگوں کی    آغاز تو میں کر دوں، انجام خدا جانے

అనగా ఇస్లాం యుద్ధముల ఫలితంగా పున్య కాలము సమీపించెను. ముగింపును అల్లాహ్‌కే వదులుతూ ఆరంభం నేను చేయుచున్నాను.

ప్రస్తుతము ఈ ప్రయత్నములతో విశ్వాసము, అవిశ్వాసముకు మధ్య యుద్ధము ఆరంభమైనది. ప్రపంచాన్ని జయించుటకు జమాఅతు ఇంకా ఎన్నో త్యాగములు సమర్పించవలసి యున్నది. ఈ వాస్తమునే జమాఅతు ముందుంచుతూ ఇట్లు ఉపదేవించిరి.

"ఈ కార్య ఉద్దేశము తాత్కాలికమైనది కాదు. సర్వ ప్రపంచ శత్రువులతో యుద్ధము చేయు సమయము ముందున్నది. అంతటా మన ద్వారాలను మూయుటకు ప్రయత్నం సాగుచున్నది. కావున మన యుద్ధము భారత దేశము వరకే పరిమితం కాదు. మన సృష్టికర్త, నిజమైన రారాజు తరపున ఇతర దేశాలలో యుద్ధము చేయవలసియుండును. అహ్మదియ్య సంస్థ ఒక సొసైటి అయినచో మన కార్యాచరణను పరిమితం చేసుకొని, అహ్మదీయులు ఉన్నచోట నిశ్శబ్దం వహించవలెనని సంతృప్తి చెందెదము. కాని కష్టమేమనగా అల్లాహ్ తాలా తరపున అందిన సందేశమును ప్రపంచమంతటా అందించవలెనని అతడు ఆజ్ఞాపించెను. మనము దానిని

అందియ్యవలెను. మన ప్రణాళిక మనమే సిద్దము చేయలేదు. మన ప్రణాళిక మన సృష్టికర్త రూపొందించెను.”

(అహ్మదియ్య చరిత్ర సంపుటి 8 పుట 151)

ఈ విధంగా గమనించినచో మనము తప్పక దృష్టిసారించ వలసినదేమనగా నవంబర్ 1934లో భారత దేశంలో నివసించుచున్న నిరుపేద అహ్మదీయుల నుద్దేశించే పవిత్ర భూమి ఖాదియాన్ నుండి తహరీకె జదీద్ ప్రారంభమైనది. వారు ఖలీఫా గారి పిలుపు మేరకు అత్యంత విశ్వాసము, నమ్మకముతో తమ ప్రాణాలు, ధనము అతని పాదాల వద్ద సమర్పించిరి. అందుకు ఫలితంగా దేశ విభజన వరకు ప్రపంచ పటంలోని 46 విదేశాల అవసరాలను ఆనందంగా సమకూర్చిరి. కాని 20 సం॥ల క్రితం 2 చిన్న దేశాలు నేపాల్, భూటాన్, భారత దేశంలోని ఒక చిన్న రాష్ట్రము సిక్కిం బాధ్యతలను మనకు ఇవ్వనైనది. మనము వాటి అవసరాల 10వ వంతు కూడ సమకూర్చలేకపోతున్నాము. భారత దేశ నివాసి అయిన ప్రతి అహ్మదీయుడు తన ప్రథమ స్థానమును గుర్తెరిగి తమ మాజీ ఉన్నతుల సంప్రదాయాలను కొనసాగిస్తూ విశ్వవ్యాప్త జమాఅతులకు ఆదర్శనీయ గొప్ప త్యాగము ప్రదర్శించవలసిన అవసరం ఎంతైనా వుంది. గౌ॥ ఫాతిహ్ అహ్మద్ డాహిరి, ఇంచార్జి ఇండియా డెస్క్ లండన్ గారు తమ ఉత్తరం QND-9256/06.11.09 లో మనతో ఇదే ఆశించుచు ఇట్లు వ్యాఖ్యానించిరి.

“అల్లాహ్ తాలా దయ, హుజూర్ అన్వర్ ప్రార్థనల, తామందరి సిబ్బంది సహకారంతో తహరీకె జదీద్ మైదానంలో ఇండియా జమాఅతు చాలా వేగంగా విజయం దిశగా పరుగెత్తు గాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) స్వదేశమైన ఈ జమాఅతు తహరీకె జదీద్ విషయంలో ప్రథమ



స్థానం కైవసం చేసుకొను గాక! ఆమీన్.”

మన స్థాన ప్రాముఖ్యతను గుర్తించి అందుకు సంబంధించిన బాధ్యతలను అత్యున్నత తరహాలో నెరవేర్చు అనుగ్రహము అల్లాహ్ తాలా ప్రసాదించు గాక! ఆమీన్ బిరహ్మతిక యా అర్హముర్రాహిమీన్.

وَآخِرُ دَعْوٰى نَا اَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ

(అంతిమంగా సర్వ లోకాల సంరక్షకుడైన అల్లాహ్‌యే సర్వ ప్రశంసలకు అర్హుడని ప్రకటిస్తున్నాము.)

BE SHUMAR ASMANI BASHARAT KI HAMIL
EK ILAHI TEHRIK

## TEHRIK-E-JADID

*BY*

***KHURSHID AHMAD ANWAR***
*WAKILUL MAL TEHRIK-E-JADID*

*TRANSLATION*
**HAFIZ SYED RASOOL NIYAZ**

***PUBLISHED*** :- WAKALA-E-MAL TEHRIK-E-JADID
ANJUMAN AHMADIYYA BHARAT, QADIAN
Copies: 1000, Year: 2011
***PRINTED AT*** :- FAZL-E-UMAR PRINTING PRESS
QADIAN-143516. DISTT. GURDASPUR, PUNJAB, INDIA